తెలుగు దినపత్రిక

# సిరి

People's Voice వార్త పత్రిక

RNI TG TEL/ 26/A0381

02-07-2026

గురువారం హైదరాబాద్

సంపుటి: (volume): 1

సంచిక: (ISSUE): 144

PUBLISHED FROM HYDERABAD పేజీలు-8 వెల:రూ.4 /–



తెలుగు దినపత్రిక

www.siridaily.com

సిరి People's Voice వార్తపత్రిక

RNI:TGTEL/26/A0381

siridailynews@gmail.com

/siridailynews

@siridailynews

epaper.siridaily.com

విలేకరులు కావలెను

ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.

99897 78881, 7702344303, 9440451575




# రేవంత్ రెడ్డికి షో అప్స్ ఎక్కువయ్యాయి!



## పార్టీని నమ్ముకున్న పాత లీడర్లు ఎక్కడ?

- కొత్తగా వచ్చిన వలస నేతల హవానే నడుస్తోంది
- ముఖ్యమంత్రి తీరు నచ్చకనే నల్గొండ సభను బహిష్కరించా
- కనీస సమాచారం ఇవ్వకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారు
- సీఎం రేవంత్‌తో మాట్లాడతానన్న పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్
- మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- అసలే మంత్రి పదవి దక్కలేదనే అసంతృప్తి
- ఆజ్యం పోసిన యాదగిరిగుట్ట పాలకమండలి నియామకం
- రాజగోపాల్ రెడ్డి కామెంట్స్‌తో ఏకీభవిస్తున్నా..

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:**

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ పాలకమండలి నియామకం అధికార పక్షంలో తీవ్రమైన రాజకీయ చిచ్చు రేపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీఠం ఎక్కిన నాటి నుండి తీసుకుంటున్న కొన్ని ఏకపక్ష నిర్ణయాలు, వ్యవహార శైలిపై పార్టీలోని సీనియర్ నేతలు, ఉద్యమ కాలం నాటి లీడర్లు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. ఈ క్రమంలోనే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి తీరుపై బహిరంగంగానే ధిక్కార స్వరం వినిపించడం కాంగ్రెస్ వర్గాల్లో పెను సంచలనంగా మారింది. సీఎం రేవంత్ రెడ్డికి కేవలం ఆర్భాటాలు ఎక్కువయ్యాయని, క్షేత్రస్థాయిలో ఒరిజినల్ కాంగ్రెస్ నేతలకు ఒరిగిందేమీ లేదంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు పొలిటికల్ హీట్ పెంచాయి.

**సొంత జిల్లాలోనే అవమానం..**

తనకు కనీస సమాచారం ఇవ్వకుండా, కనీసం సంప్రదించకుండానే యాదగిరిగుట్ట పాలకమండలిని ఎలా ఏర్పాటు చేస్తారని రాజగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన కీలక నేతగా ఉన్న తనను పక్కనబెట్టి నిర్ణయాలు తీసుకోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 'తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో అసలైన పాత లీడర్లు, నిబద్ధత కలిగిన నాయకులు ఇప్పుడు ఎక్కడున్నారు?' అని ఆయన సూటిగా ప్రశ్నించారు. పార్టీలో ఇప్పుడు కేవలం కొత్తగా వచ్చిన వాళ్ల హవానే నడుస్తోందని, పార్టీ కోసం దశాబ్దాలుగా జెండా మోసిన సీనియర్లకు కనీస గౌరవం దక్కడం లేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డి తీరు నచ్చకనే తాను

మిగతా 2వ పేజీలో..

## ఇజ్జత్ పోయేదానికి ఢిల్లీకి ఎందుకు వెళ్లాలి

- తెలంగాణను పదేపదే కించ పరుస్తున్న రేవంత్
- కాళేశ్వరంపై ప్రపంచమంతా అభినందిస్తే...విమర్శలా
- కోటి ఎకరాల మాగాణంగా కేసీఆర్ తీర్చిదిద్దారు
- బీఆరఎస్, కాంగ్రెస్ పాలనపై మేం చర్చకు సిద్ధమే
- తేదీ సమయం చెబితే రావడానికి రెడీగా ఉన్నాం
- మీడియా సమావేశంలో రేవంత్‌కు కేటీఆర్ సవాల్

**హైదరాబాద్, జూలై 1, సిరి న్యూస్:**

కాంగ్రెస్‌కు ఇచ్చిన అవకాశంలో 50 శాతం పూర్తయిందని.. ఇప్పటివరకు ఏం చేశారో ఆ పార్టీ చెప్పుకోలేకపోతోందని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. కేసీఆర్ అధికారం నుంచి దిగిపోయేనాటికి రూ.3.50లక్షల కోట్ల అప్పు మాత్రమే ఉందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అప్పుల కారణంగా ఢిల్లీకి వెళితే ఇజ్జత్ పోతోందంటున్న సీఎం.. 72 సార్లు ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. తెలంగాణ

మిగతా 2వ పేజీలో..

## పిల్లలతో కేటీఆర్ సందడి

- 'ది అండర్ 18 వరల్డ్' కార్యక్రమం ప్రోమో వైరల్
- చిన్నారుల ప్రశ్నలకు సరదా సమాధానాలు
- లైవ్‌లో ప్రభాస్‌కు ఫోన్ చేసిన మాజీ మంత్రి
- పుష్అప్స్‌తో ఫిట్‌నెస్ చూపించిన కేటీఆర్

2





## వైఫల్యాలపై దృష్టి మరల్చే ఎత్తులు

- రైతుల పేరుతో కొత్త డ్రామాలకు తెరతీసారు
- అన్నదాతల అసలు సమస్యలపై పట్టింపేది
- సీఎం రేవంత్ కు హరీష్ రావు సవాల్

2

## బీజేపీలో భారీగా సంస్థాగత మార్పులు

- హస్తినలో జోరుగా ప్రచారం
- కేంద్ర మంత్రివర్గంతో పాటు పార్టీలోనూ ప్రక్షాళనకు కసరత్తు
- బీఎల్ సంతోష్ బాధ్యతల్లో మార్పుపై ఢిల్లీ వర్గాల్లో చర్చ
- తదుపరి తరం నాయకత్వానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు ప్రచారం
- ఆర్ఎస్ఎస్‌బీజేపీ సమన్వయంపై కొత్త వ్యూహంపై ఊహాగానాలు

**న్యూఢిల్లీ, జూన్ 28, సిరి న్యూస్:**

భారతీయ జనతా పార్టీలో త్వరలోనే భారీ సంస్థాగత మార్పులు చోటుచేసుకోనున్నాయనే ప్రచారం జాతీయ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణతో పాటు పార్టీ నిర్మాణంలోనూ సమూల మార్పులకు అధిష్ఠానం సిద్ధమవుతున్నట్లు ఢిల్లీ రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇందులో భాగంగా

మిగతా 3వ పేజీలో..

## అనలాగ్, మెగా సంస్థల సంయుక్త భాగస్వామ్యం

- ట్రాఫిక్ తదితర సమస్యలపై చెక్ పెట్టే సాంకేతికత
- సిఎం రేవంత్‌తో భేటీ అయినా మేఘా కృష్ణారెడ్డి
- అన్‌లాగ్ సిఇవో అలెక్స్ కిప్‌మాన్



**హైదరాబాద్, జూలై 1, సిరి న్యూస్:**

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో అనలాగ్ వ్యవస్థాపకుడు, సీఈఓ అలెక్స్ కిప్‌మాన్, మెగా ఇంజనీరింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ ఎండీ పి. కృష్ణారెడ్డి ఎంసీఆర్ హెచఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో సమావేశమయ్యారు. సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సలహాదారు కె. రామకృష్ణారావు, ఇన్వెస్ట్ సీఈఓ, హైదరాబాద్ మెట్రోరైల్ అదనపు ఎండీ బి. అజిత్ రెడ్డి పాల్గొన్నారు.అనలాగ్, మెగా సంస్థల సంయుక్త భాగస్వామ్యంలో చేపడుతున్న ప్రాజెక్టుల పురోగతిపై ఈ సందర్భంగా చర్చించారు. అనలాగ్, మెగా సంస్థల సంయుక్త భాగస్వామ్యంలో భవిష్యత్తరాలకు అవసరమైన మేధోపరమైన మౌలిక సదుపాయాలు, ఫిజికల్

మిగతా 2వ పేజీలో..

## రాష్ట్ర అజెండా మారాల్సిన అవసరం ఉంది

- తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్, జూలై 1, సిరి న్యూస్:**

రాష్ట్ర అజెండా మారాల్సిన అవసరం ఉందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హావి□ల ను పూర్తిస్థాయిలో

మిగతా 2వ పేజీలో..





## ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వ వైద్యుల కీలక పాత్ర

- నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం కృషి
- డాక్టర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన మంత్రి దామోదర

**హైదరాబాద్, జూలై 1, సిరి న్యూస్:**

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులందరికీ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శుభాకాంక్షలు తెలిపారు. తమ నైపుణ్యం ద్వారా ప్రతి రోజూ వేల ప్రాణాలను డాక్టర్లు కాపాడుతున్నారని మంత్రి పేర్కొన్నారు. సమాజ ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వ వైద్యులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని, వారి సేవలు ఆరోగ్య వ్యవస్థకు ఎంతో కీలకమని అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే

మిగతా 2వ పేజీలో..



## హైదరాబాద్ మెట్రో అదనపు ఎండీగా అజిత్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:**

హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ అదనపు మేనేజింగ్ డైరెక్టర్‌గా బి.అజిత్ రెడ్డి బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. రసూల్ పురాలోని మెట్రో రైల్ భవన్ లో ఆయన బాధ్యతలు స్వీకరించారు. హెచ్ఎంఆర్ఎల్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శివేంద్ర ప్రతాప్ ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు ఎండీ అజిత్ రెడ్డి హెచ్ఎంఆర్ఎల్ ఉన్నతాధికారులతో ఫేజ్ 1, ఫేజ్ 2 తాజా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కొత్త అదనపు ఎండీ అజిత్ రెడ్డిని కలిసిన వారిలో హెచ్ఎంఆర్ఎల్ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ బి.ఆనంద మోహన్, జనరల్ మేనేజర్లు ఎం.విష్ణువర్ధన్ రెడ్డి, డి.సూర్యప్రకాశం, శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ ఇంజినీర్ వై. సాయపరెడ్డి ఉన్నారు.

## రామ మందిరంలో దొంగతనంపై కేంద్రం స్పందించాలి

- ప్రధాని మోదీ, అమిత్ షా మౌనం వీడాలని జగ్గారెడ్డి డిమాండ్
- భక్తుల హుండీ సొమ్ము భద్రతపై ప్రశ్నలు
- కేటీఆర్ విమర్శలపైనా స్పందించిన కాంగ్రెస్ నేత

3



## ఔటర్ రింగ్ రోడ్డుపై కాల్పుల కలకలం



- పోలీసులపై మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ భూష్మి శ్రీకాంత్ దాడి
- ఆత్మరక్షణ కోసం పోలీసుల కాల్పులు

2

# వైఫల్యాలపై దృష్టి మరల్చే ఎత్తులు

**హైదరాబాద్, జూలై 1, సిరి న్యూస్:**

శిల్పకళావేదిక సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలపై బీఆరఎస్ అగ్రనేత, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో పూర్తిగా విఫలమైందని, ఆ వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మరల్చేందుకే రేవంత్ రెడ్డి రైతుల పేరుతో కొత్త డ్రామాలకు తెరతీశారని మండిపడ్డారు. రైతు భరోసా పేరుతో కేవలం పబ్లిసిటీ స్టంట్లు చేస్తూ, అన్నదాతల అసలు సమస్యలను పక్కన పెట్టేసి గొప్పలు చెప్పుకోవడం తప్ప ఈ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి మాట్లాడేవన్నీ చేతగాని మాటలు, చెత్త వాగుడు తప్ప వాటి వల్ల రైతులకు కొత్తగా ఒరిగిందేమీ లేదన్నారు. ప్రభుత్వం చెబుతున్న లెక్కల్లోని డొల్లతనాన్ని హరీష్ రావు ఆధారాలతో సహా ఎండగట్టారు. ఒకే సభలో ఉంటూ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క రైతుల కోసం రూ.1.56 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెబితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం రూ.1.75 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెబుతున్నారని, అసలు వీరిద్దరిలో ఎవరి లెక్కలు నిజమని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో చేసింది ఏమీ లేదు కాబట్టే ఇద్దరూ ఇష్టం వచ్చినట్లు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. 2027 మార్చి 31 వరకు వ్యవసాయ రంగానికి చేసిన మొత్తం బడ్జెట్ కేటాయింపులే సుమారు రూ.82 వేల కోట్లు అయితే, జూన్ 2026 నాటికే లక్షా 56 వేల కోట్లు, లక్షా 75 వేల కోట్లు ఎలా ఖర్చు చేశారో సమాధానం చెప్పాలని నిలదీశారు. బడ్జెట్ లో లేని డబ్బును ఖర్చు చేశారా? లేక రైతులను మభ్యపెట్టడానికి కల్పిత లెక్కలు చెబుతున్నారా? అని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్ధాలను పదిసార్లు చెప్పినా అవి నిజాలు కావని, లేనివి ఉన్నట్లు చెప్తే రైతులు నమ్మరని హితవు పలికారు. ఎన్నికల సమయంలో ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఓట్లు అడిగారని, తీరా అధికారంలోకి వచ్చాక ఇప్పుడు కేవలం స్వల్పకాలిక రుణాలకే మాఫీ వర్తిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పడం రైతులను దారుణంగా మోసం చేయడం కాదా అని హరీష్ రావు ప్రశ్నించారు. ఇదే ముందే చెప్పి ఉంటే రైతులు కాంగ్రెస్‌ను నమ్మేవారా అని అడిగారు. మేనిఫెస్టోలో ఒక మాట, అధికారంలోకి వచ్చాక మరో మాట చెప్పడం కాంగ్రెస్ మోసపూరిత వైఖరికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఫేక్ ప్రచారాలు చేసుకోవడం ఆపి, రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో రైతులే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలను ఎలా గాలికి వదిలేశారో, అన్నదాతను ఎలా మోసం చేశారో నిరూపించడానికి తాము సిద్ధంగా ఉన్నామని.. దీనిపై చర్చించేందుకు కేవలం అసెంబ్లీ మాత్రమే కాదు, ఏ వేదికపైనైనా తాము సిద్ధమని హరీష్ రావు సవాల్ విసిరారు.

## ఇజ్జత్ పోయేదానికి ఢిల్లీకి ఎందుకు వెళ్లాలి

**మొదటిపేజీ తరువాయి**

భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. రైతుభరోసా నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్ చేసిన విమర్శలపై ఆయన స్పందించారు. బీఆరఎస్, కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధమా?అని సీఎం విసిరిన సవాల్‌ను తాను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. తేదీ, సమయం ఫిక్స్ చేయాలన్నారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా కేసీఆర్ తీర్చిదిద్దారు. 2014`15లో రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి 26లక్షల హెకార్లు మాత్రమే. కేసీఆర్ అధికారం నుంచి దిగేపోయే నాటికి ఆ సంఖ్య 59 లక్షల హెక్టార్లకు చేరింది. కాళేశ్వరం ప్రాజెక్టును చూసి ప్రపంచమంతా ఆశ్చర్యపోయింది. బీఆరఎస్ అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా ముందుకెళ్లి అద్భుతాలు చేశాం. హైదరాబాద్‌ను చూసి న్యూయార్క్‌లా ఉందని రజనీకాంత్ అన్నారు. ఇటీవల రాష్ట్ర పర్యటనకు వచ్చిన మేఘాలయ సీఎం కాన్రాడ్ సంగ్మా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను చూసి ఫోన్ చేసి అభినందించారు. ఫాక్స్‌కాన్ ఛైర్మన్ కూడా గతంలో హైదరాబాద్‌పై ప్రశంసలు కురిపించారు. సీఎం రేవంత్ పదేపదే రాష్ట్రాన్ని అవమానిస్తున్నారు. మమ్మల్ని దూషించండి, కేసులు పెట్టుకోండి.. కానీ తెలంగాణను దూషించవద్దు, ప్రజల మనోసె□థర్యాన్ని దెబ్బతీయవద్దు. ఇంతటి భావదారిద్యం ఉన్న సీఎంను ఎప్పుడూ చూడలేదు. తెలంగాణ గొప్పతనం, ఎదుగుదల రేవంత్‌కు జీర్ణం కాకపోవచ్చు. పరిపాలన చేతగాక గత ప్రభుత్వంపై ఇంకా ఎన్ని రోజులు ఏడుపులు? సీఎం, డిప్యూటీ సీఎంకు అబద్దాలు చెప్పడంలో కూడా పొంతన లేదు. కాగ్ లెక్కలు నమ్మాలా? కాకి లెక్కలు నమ్మాలా? సీఎం, కుటుంబ సభ్యుల దోపిడీతో రాష్ట్రం ఆస్తులు కోల్పోతోంది. దండుపాళ్యం ముఠాలా కాంగ్రెస్ నేతలు దోచుకుంటున్నారు. రాహుల్ బంధు, పొంగులేటి బంధు, సోదరుల బంధు బంద్ చేయాలి. అబద్దాలు ఆడటం రేవంత్‌కు జన్మహక్కు. ఈసారి ఆయనకు ప్రతిపక్ష పాత్ర కూడా మిగలదు. అద్భుతమైన ప్రగతిభవన్ ఉంటే దాన్ని వదిలేసి రూ.200 కోట్లతో మరో క్యాంపు కార్యాలయం నిర్మించారు. కాంపౌండ్ వాల్ నిర్మాణానికే రూ.19 కోట్లు ఖర్చు చేశారు. కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధం. తేదీ, సమయం ఫిక్స్ చేయాలి. అసెంబ్లీనా?ప్రెస్‌క్లబ్‌లోనా?జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లోనా? ఎక్కడైనా నేను రెడీ. కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ ప్రకటించిన వరంగల్ చౌరస్తానా? 2లక్షల ఉద్యోగాలు అని రాహుల్‌గాంధీ డైలాగులు కొట్టిన అశోక్‌నగర్ చౌరస్తానా? మీరొస్తారో, రాహుల్‌గాంధీ వస్తారో రండి. మీ తప్పులను గణాంకాలతో సహా బయటపెడతాం. పాలనా వైఫల్యాలను ఎండగట్టకపోతే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకొంటా‘ అని రేవంత్‌కు కేటీఆర్ సవాల్ విసిరారు. మీడియా సమావేశంలో బిఆరఎస్ నేతలు సబితా ఇంద్రారెడ్డి, తలసాని పాల్గొన్నారు.

## అనలాగ్, మెగా సంస్థల సంయుక్త భాగస్వామ్యం

**మొదటిపేజీ తరువాయి**

ఇంటెలిజెన్స్ ఆధారిత పరిష్కారాలపై తమ ఆలోచనలను సమావేశంలో వివరించారు. హైదరాబాద్ ట్రాఫిక్ పైలట్ ప్రాజెక్టు వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు. నగరంలో ఎదురయ్యే సమస్యలకు సత్వర పరిష్కారానికి దోహదపడే సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై వారు సమావేశంలో వివరించారు. గరంలో అత్యాధునిక ఫిజికల్ ఇంటెలిజెన్స్ ప్లాట్ ఫామ్స్ వినియోగం వల్ల ప్రయోజనాలను తెలిపారు.సెన్సర్లు, రోబోటిక్స్ వంటి ఫిజికల్ ఇంటెలిజెన్స్ వినియోగం ద్వారా సురక్షితమైన, సమర్థవంతమైన, వేగంగా స్పందించే పట్టణ రవాణా వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి ఎలా తోడ్పుతుందన్న అంశాలను వివరించారు. ట్రాఫిక్ రద్దీని గుర్తించి తదనుగుణంగా సిగ్నళ్ల వ్యవస్థ, నీటి లీకేజీలను ముందుగానే గుర్తించి మరమ్మతులు చేపట్టడం, అవసరానికి అనుగుణంగా విద్యుత్ వినియోగాన్ని నిర్వహించడం, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలకు మార్గం సుగమం చేయడం వంటి కాగ్నిటివ్ సిటీస్ రూపకల్పనకు ఉన్న విస్తృత అవకాశాలను సమావేశంలో సమావేశంలో వివరించారు. వేగంగా పెరుగుతున్న పట్టణాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, అభివృద్ధి చెందుతున్న సాంకేతికత, ప్రభుత్వాల కార్యనిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించడం, పౌరులకు అందించే సేవలను మరింత మెరుగుపరచడం, అలాగే డేటా ఆధారిత మౌలిక సదుపాయాల ప్రణాళికకు ఎలా దోహదపడతాయో ఇరు సంస్థలు వివరించాయి. సందర్భంగా ముఖ్యమంత్రి ఇటు సంస్థలకు పలు సూచనలు చేశారు.హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఇంటిగ్రేట్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా సిగ్నల్స్ పనిచేసే విధానాన్ని తీసుకురావాలన్నారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించేలా ఎఐ కి అనుసంధానించాలని సీఎం సూచించారు. మావేశం అనంతరం ముఖ్యమంత్రి గారి సమక్షంలో అనలాగ్, ఎంఈఐఎల్ సంయుక్త భాగస్వామ్యంతో అవగాహన ఒప్పందం కుదిరింది. పరస్పరం సాంకేతిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడం, ఆవిష్కరణల ఆధారిత మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ ఒప్పందం కీలకంగా మారుతుంది.

## ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వ వైద్యుల కీలక పాత్ర

**మొదటిపేజీ తరువాయి**

లక్ష్యంతో వైద్యులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఆధునిక వైద్య సౌకర్యాలు, తగిన మానవ వనరులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తోందని తెలిపారు. ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో 440 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు, 1,616 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టులు, సుమారు 800 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేసినట్లు మంత్రి గుర్తు చేశారు. డాక్టర్లతో పాటు ఇతర పోస్టులను కూడా పెద్ద సంఖ్యలో భర్తీ చేశామని చెప్పారు. సుమారు 15 వేల పోస్టులు భర్తీ చేశామని తెలిపారు. ఉద్యోగాల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న డెంటిస్టుల ఆకాంక్షను నెరవేర్చుతూ 48 డెంటల్ సర్జన్ పోస్టులను భర్తీ చేశామని మంత్రి గుర్తు చేశారు. ఈ రెండున్నర సంవత్సరాల్లో సుమారు 1,300 మంది డాక్టర్లకు పదోన్నతులు కల్పించినట్లు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. డాక్టర్ల దశాబ్దకాల ఆకాంక్ష అయిన ఉస్మానియా నయా హాస్పిటల్ నిర్మాణాన్ని ప్రారంభించామని, అలాగే గాంధీ, ఉస్మానియా మెడికల్ కాలేజీల్లో నూతన హాస్టళ్ల నిర్మాణం పూర్తికావొచ్చిందని మంత్రి తెలిపారు. వైద్యులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న సెకండరీ హెల్త్ కేర్ డైరెక్టరేట్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్లు, ఇతర సిబ్బందికి మెరుగైన వర్క్ ఎన్విరాన్‌మెంట్ కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. జూనియర్ డాక్టర్ల సె□టఫండ్, సీనియర్ రెసిడెంట్ల గౌరవ వేతనాలను 15 శాతం మేర పెంచామని మంత్రి గుర్తు చేశారు. అద్దె భవనాలు, పాత భవనాల్లో కొనసాగుతున్న మెడికల్ కాలేజీలు, హాస్పిటళ్లకు అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఆధునిక భవనాలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని స్పష్టం చేశారు. భవిష్యత్తులోనూ వైద్యుల సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా వైద్యులు తమ సేవలను కొనసాగించాలని కోరుతూ, డాక్టర్స్ డే సందర్భంగా మరోసారి రాష్ట్రంలోని వైద్యులందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్ర అజెండా మారాల్సిన అవసరం ఉంది

**మొదటిపేజీ తరువాయి**

అమలు చేయకుండానే మళ్లీ అధికారంలోకి వస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలలు కంటున్నారని ఆమె విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నిధులు లేవని చెబుతూ, మరోవైపు మూసీ ప్రాజెక్టుకు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడి 12 సంవత్సరాలు గడిచినా పేద ప్రజల జీవితాల్లో ఆశించిన మార్పు రాలేదని కవిత అన్నారు. వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చాలనే సంకల్పంతోనే తెలంగాణ రక్షణ సేనను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే పేదలపై ఆర్థిక భారం లేకుండా ఉచిత విద్య, ఉచిత వైద్యాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర అజెండా మారుస్తానన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేయాలని హార్డ్ వర్క్‌నే నమ్ముకోవాలని కవిత సూచించారు.

## రేవంత్ రెడ్డికి షో అప్స్ ఎక్కువయ్యాయి!

**మొదటిపేజీ తరువాయి**

ఇటీవల నల్గొండ జిల్లాలో జరిగిన అధికారిక సభకు సైతం హాజరు కాకుండా దూరంగా ఉన్నానని బాహాటంగానే ప్రకటించి తన నిరసనను వ్యక్తపరిచారు.



**డబ్బులకు పదవుల దందా?**

రాజగోపాల్ రెడ్డి చేసిన ఈ కామెంట్లు సందర్భాన్ని బట్టి చేసినవే అయినప్పటికీ, ఇవి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలోని మెజారిటీ సీనియర్ నేతలను తీవ్ర ఆలోచనలో పడేశాయి. ఎందుకంటే ముఖ్యమంత్రిపై ఇలాంటి అసంతృప్తి రావడం ఇదే మొదటిసారి కాదు. కొన్ని రోజుల క్రితం కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేత, మాజీ మంత్రి ఒకరు బహిరంగంగానే సంచలన విమర్శలు చేశారు. పార్టీలో కష్టపడిన వారికి కాకుండా, కేవలం కోట్లు కుమ్మరించే వారికే పదవులు దక్కుతున్నాయని, డబ్బులకు పదవులను అమ్ముకుంటున్నారంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు అప్పట్లో పార్టీని డిఫెన్స్‌లో పడేశాయి. ఇలా రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది సీనియర్ నేతలను వ్యూహాత్మకంగా పక్కనబెడుతూ, ఇతర పార్టీల నుండి వచ్చిన వలస నేతలకు సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారనే విమర్శ రోజురోజుకూ బలపడుతోంది.

**రాజగోపాల్ రెడ్డి మాటలతో ఏకీభవిస్తా: పీసీసీ చీఫ్ సంచలనం**

ఈ మొత్తం ఎపిసోడ్‌లో ఊహించని మలుపుగా.. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. యాదగిరిగుట్ట పాలకమండలి ఏర్పాటు విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శైలిపై రాజగోపాల్ రెడ్డి చేసిన విమర్శలతో తాను వంద శాతం ఏకీభవిస్తున్నానని మహేష్ కుమార్ గౌడ్ సంచలన ప్రకటన చేశారు. పార్టీ అధినాయకుడిగా సీనియర్ల ఆవేదనలో న్యాయముందని భావిస్తున్నానని, ఈ తీవ్రమైన సమన్వయ లోపం అంశంపై తాను స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. పీసీసీ అధ్యక్షుడే స్వయంగా ముఖ్యమంత్రి నిర్ణయాలకు వ్యతిరేకంగా, అసంతృప్త నేతకు మద్దతుగా నిలవడం చూస్తుంటే రాబోయే రోజుల్లో టీ కాంగ్రెస్‌లో సీఎం వర్సెస్ సీనియర్ల గ్రూపు రాజకీయం మరింత ముదిరేలా కనిపిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

**పదవి దక్కలేదనే అసంతృప్తికి తోడు..**

మంత్రివర్గ విస్తరణలో తనకు తగిన ప్రాధాన్యత ఇచ్చి, మంత్రి పదవి కల్పించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇప్పటికే పలుమార్లు బహిరంగంగానే తన ఆకాంక్షను వ్యక్తం చేస్తూ, పరోక్ష విమర్శలతో అధిష్ఠానంపై ఒత్తిడి పెంచుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఉమ్మడి నల్గొండ జిల్లాలోని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ పాలకమండలి నియామకం వ్యవహారం.. ఆయన ఆగ్రహానికి మరింత ఆజ్యం పోసినట్లయింది. తన సొంత జిల్లాకు సంబంధించిన కీలక నిర్ణయాల్లో తనకు కనీస సమాచారం ఇవ్వకపోవడం, సీనియర్లను పక్కనబెట్టి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారనే భావన రాజగోపాల్ రెడ్డిలో ఉన్న అసంతృప్తి జ్వాలలను మరింత ఉధృతం చేసింది. మంత్రి పదవి దక్కలేదనే అసంతృప్తికి తోడు, ఈ తాజా ఘటన తోడవ్వడంతోనే ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై నేరుగా ధిక్కార స్వరాన్ని వినిపించేలా చేసిందని రాజకీయ వర్గాల్లో బలంగా చర్చ జరుగుతోంది.

## పిల్లలతో కేటీఆర్ సందడి

**హైదరాబాద్, జూలై 1, సిరి న్యూస్:**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ రాజకీయాలకు భిన్నంగా ఓ వినోదాత్మక కార్యక్రమంలో సందడి చేశారు. ‘ది అండర్ 18 వరల్డ్’ పేరుతో చిన్నారులతో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి సంబంధించిన ప్రోమో విడుదల కాగా, అందులో కేటీఆర్ కనిపించిన తీరు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. చిన్నారులు అడిగిన పలు ఆసక్తికర ప్రశ్నలకు కేటీఆర్ సరదాగా స్పందించారు. కొన్ని ప్రశ్నలకు నవ్వుతూ సమాధానాలు చెప్పిన ఆయన, మరికొన్నింటికి తల పట్టుకుని ఆలోచించడం ప్రోమోలో కనిపించింది. ఇదే కార్యక్రమంలో టాలీవుడ్ నటుడు ప్రభాస్‌కు కేటీఆర్ ఫోన్ చేయడం మరో ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో పాల్గొన్న ఓ చిన్నారి విసిరిన సవాల్‌ను స్వీకరించిన కేటీఆర్ వేదికపైనే పుష్‌అప్స్ చేసి తన ఫిట్‌నెస్‌ను ప్రదర్శించారు. అనంతరం కార్యక్రమం జరుగుతున్న సమయంలో ఆయన సతీమణి శైలిమ నుంచి ఫోన్ రావడంతో, ప్రస్తుతం కార్యక్రమంలో ఉన్నానని చెప్పి కాల్ ముగించిన దృశ్యాలు కూడా ప్రోమోలో చోటుచేసుకున్నాయి.

కేటీఆర్‌లోని మరో కోణాన్ని ఆవిష్కరించిన ఈ కార్యక్రమం పూర్తి ఎపిసోడ్ త్వరలో విడుదల కానుండగా, దీనిపై రాజకీయ వర్గాలతో పాటు సామాజిక మాధ్యమాల్లోనూ ఆసక్తి నెలకొంది.

## ఔటర్ రింగ్ రోడ్డుపై కాల్పుల కలకలం

**హైదరాబాద్, జూలై 1, సిరి న్యూస్:**

హైదరాబాద్‌లోని ఔటర్ రింగ్ రోడ్డుపై బుధవారం తెల్లవారుజామున కాల్పులు కలకలం సృష్టించాయి. మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ భూష్మి శ్రీకాంత్ హైదరాబాద్‌లో ఉన్నారనే సమాచారంతో అతన్ని పట్టుకునేందుకు నల్లగొండ సీసీఎస్ పోలీసుల బృందం అక్కడకు వెళ్లింది. ఆదిభట్ల పోలీస్ స్టేషన్ సమీపంలోని బొంగులూరు ఓఆరఆర్ ఎగ్జిట్ 12 వద్ద శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించగా.. పోలీసులపై తిరగబడి కత్తితో దాడి చేశారు. ఈ క్రమంలో పోలీసులు ఆత్మరక్షణ కోసం అతనిపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో నల్లగొండ సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధనగిరి తలకు గాయమైనట్లు సమాచారం. వివరాల్లోకి వెళ్తే.. పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపూర్‌కు




చెందిన భూష్మి శ్రీకాంత్ చిన్న చిన్న దొంగతనాలు చేస్తుండేవాడు. 2007లో అతడిని అరెస్టు చేసే క్రమంలో కానిస్టేబుల్ వేణుబాబును చంపి పారిపోయాడు. అప్పటి నుంచి 120కిపైగా పైగా నేరాలు చేశాడు. ఒక్క నల్లగొండ జిల్లాలోనే అతనిపై సుమారు 300 వరకు కేసులు ఉన్నాయి. దీంతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శ్రీకాంత్ ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో భూష్మి శ్రీకాంత్ హైదరాబాద్‌లో ఉన్నాడనే సమాచారం తెలియడంతో సీసీఎస్ పోలీసుల బృందం వెళ్లింది. బొంగులూరు ఎగ్జిట్ వద్ద శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించింది. ఈ క్రమంలో తప్పించుకునేందుకు శ్రీకాంత్ కత్తితో పోలీసులపై దాడికి దిగాడు. దీంతో ఆత్మరక్షణ కోసం పోలీసులు గాల్లోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. తర్వాత నిందితుడి కాళ్లపై కాల్చారు. అనంతరం అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్ తలకు గాయమైంది. దీంతో హెడ్ కానిస్టేబుల్‌ను ఆస్పత్రికి తరలించారు. నిందితుడి తలకు గాయం కావడంతో హైదరాబాద్ వనస్థలిపురంలోని ఆస్పత్రికి తరలించారు.

## వీబీ జీ రామ్ జీ ని రద్దు చేయాలి

- **సీపీఐ ఆధ్వర్యంలో ప్రజాసంఘాల ఆందోళన**

**ఖమ్మం, జూలై 1, సిరి న్యూస్:**

పేదలకు ఉపాధిని దూరం చేసే వీబీ జీ రామ్ జీ ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎం) ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం కారేపల్లి తాసీల్దార్ కార్యాలయం, ఎర్రబోడు, మాణిక్యారం, విశ్వనాథపల్లి, గాంధీనగర్, గాదెపాడు, చీమలపాడు గ్రామ పంచాయతీ కార్యాలయాల ఎదుట అందోళన చేపట్టారు. అంక్షలు లేకుండా పేదలకు ఉపాధి కల్పించాలని, రైతులకు నష్టదాయకమైన విద్యుత్ సవరణ చట్టం, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొండబోయిన నాగేశ్వరరావు, సీఐటీయు మండల కన్వీనర్ కె.నరేంద్ర, రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణా ఉపాధి హామీని రద్దు చేసి వీబీ జీ రామ్ జీ పేరుతో పేదలకు ఉపాధి దూరం చేయుటకు పూనుకుందన్నారు. వీబీ జీ రామ్ జీ బిల్లును జులై 1 నుండి అమలు చేయనున్నట్లు ప్రకటించిందని, దీనిలో కేంద్రం 60 శాతం రాష్ట్రం 40 శాతం నిధులు భరాయించాలని పేర్కొనడం ఉపాధి కల్పన నుండి కేంద్రం దూరం జరగటమేనన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే రైతు భరోసా ఎగవేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా రైతు డిస్టిబ్యూషన్ కంపెనీని ఏర్పాటు చేసి ఉచిత కరెంట్ కు మంగళం పాడే పరిస్థితిని తీసుకరానుందన్నారు. కేంద్ర, రాష్ట్ర పాలకుల తీరుపై పోరాటాలే శరణ్యమన్నారు. పోరాటాలతోనే పాలకుల దిగివచ్చి పేదలకు అనుకూల నిర్ణయాలు తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నేతలు పలువురు పాల్గొన్నారు.

## మహారాష్ట్రలో బాబ్లీ గేట్లు ఎత్తివేత


**నిజామాబాద్, జూలై 1, సిరి న్యూస్:**

మహారాష్ట్రలోని ఎగువ గోదావరి నదిపై నిర్మించిన బాబ్లీ గేట్లను సెంట్రల్ వాటర్ కమిషన్ (సిడబ్ల్యుసి), మహారాష్ట్ర, తెలంగాణ ఇరిగేషన్ అధికారుల సమక్షంలో 14 గేట్లను ఎత్తివేశారు. బాబ్లీ ప్రాజెక్టులో నీటి నిల్వ స్వల్పంగా ఉండడంతో తెలంగాణ ప్రాంతానికి కేవలం 0.20 టిఎంసిల వరద మాత్రమే వచ్చింది. ఈ దశాబ్ద కాలంలో ఎగువ గోదావరి నుంచి ఇంత తక్కువ మొత్తంలో వరద రావడం ఇదే తొలిసారి అని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. ఎత్తిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లు అక్టోబర్ 28వ తారీఖు వరకు తెరిచి ఉంటాయి. అంతర్ రాష్ట్ర జలవివాదాలు నేపథ్యంలో సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఏటా వర్షాకాలంలో, ఎండాకాలంలో బాబ్లి గేట్లను ఎత్తి దిగువకు వరద వదిలిపెడుతున్నారు.

## మీ రోజులు దగ్గరపడ్డాయి.. అందుకే ఈ విమర్శలు

**న్యూఢిల్లీ, జూలై 1, సిరి న్యూస్:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌ను రేవంత్ ఎగతాళి చేయడంపై ఆ పార్టీ జాతీయ ప్రతినిధి ప్రేమ్ శుక్లా మండిపడ్డారు. 'మీ రోజులు దగ్గరపడ్డాయి' అంటూ హెచ్చరించారు. పశ్చిమ బెంగాల్‌తో తెలంగాణను పోల్చడంపై తెలంగాణ సీఎంకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ నేతల అహంకారం, చంచల రాజకీయం త్వరలోనే కుప్పకూలుతుందని.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాజయం తప్పదని వార్నింగ్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి అహంకారానికి త్వరలోనే తెరపడనుందన్నారు. గతంలో బీఆరఎస్‌కు పట్టిన గతే ఇప్పుడు కాంగ్రెస్‌కు పడుతుందని ప్రేమ్ శుక్లా హెచ్చరించారు. 'రేవంత్ రెడ్డి.. కళ్లు తెరిచి చూడండి.. 22 రాష్టాలో అధికారంలో ఉన్న ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ బీజేపీ. 2028 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరడం ఖాయం. రేవంత్ రెడ్డి పదవి మరికొన్ని నెలలు మాత్రమే.. మీ రోజులు దగ్గరపడ్డాయి' అంటూ బీజేపీ నేత ప్రేమ్ శుక్లా ఘాటు వ్యాఖ్యలు చేశారు.



# రామ మందిరంలో దొంగతనంపై కేంద్రం స్పందించాలి

హైదరాబాద్, జూలై 1, సిరి న్యూస్:



అయోధ్య శ్రీరామ మందిరంలో జరిగినట్లు వెలుగులోకి వచ్చిన దొంగతనం ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే స్పందించాలని కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. భక్తులు హుండీలో సమర్పించిన సొమ్ము దోచుకుపోయినట్లు ఆరోపణలు వస్తున్నప్పటికీ కేంద్రం స్పందించకపోవడం ఆశ్చర్యకరమని విమర్శించారు.

అయోధ్యతో పాటు ఉత్తరప్రదేశ్‌లో కూడా బీజేపీ ప్రభుత్వమే అధికారంలో ఉందని జగ్గారెడ్డి గుర్తు చేశారు. రామ మందిర ట్రస్ట్ వ్యవహారాలు కూడా బీజేపీ నాయకత్వ పరిధిలోనే ఉన్నాయని పేర్కొంటూ, ఈ ఘటనపై ఎవరూ నోరు విప్పకపోవడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోందన్నారు. ఈ అంశంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎంపీలను పంపించి పూర్తి వివరాలు సేకరించాలని సూచించారని తెలిపారు.

**బీజేపీపై విమర్శలు**

ఇన్నేళ్లుగా బీజేపీ శ్రీరాముడి పేరును రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించుకుందని జగ్గారెడ్డి ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావడానికి శ్రీరాముడి పేరు కూడా ఒక కారణమని చెబుతూ, ఇప్పుడు అదే రాముడి ఆలయంలో జరిగిన ఘటనపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ఇలాంటి ఘటన జరిగి ఉంటే బీజేపీ పెద్ద ఎత్తున ఆందోళనలు చేసేదని అన్నారు. మహాత్మా గాంధీ కూడా "రఘుపతి రాఘవ రాజారాం" అని చెప్పేవారని, నెహ్రూ హయాంలో కూడా రాముడి పాలన కొనసాగిందని వ్యాఖ్యానించారు. రామ మందిరంలో జరిగిన ఘటనను చిన్న విషయంగా తీసుకోవడం సరికాదని, దీనిపై ప్రధాని మోదీ ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందన**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్న విమర్శలపైనా జగ్గారెడ్డి స్పందించారు. కేటీఆర్ ప్రస్తుతం ఖాళీగా ఉండటంతోనే విమర్శలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం రాష్ట్ర పాలన, సంక్షేమ కార్యక్రమాల అమలులో నిమగ్నమై ఉన్నారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ల పథకం, ఉచిత విద్యుత్ వంటి హామీలను అమలు చేస్తోందని చెప్పారు. గత ప్రభుత్వ అప్పులను తీర్చడంతో పాటు ప్రజలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కేటీఆర్ ఎన్ని విమర్శలు చేసినా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగానే కొనసాగుతారని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు.

# టూవీలర్‌ను ఢీకొన్న కాలేజీ బస్సు

- **మహిళ అక్కడిక్కడే మృతి**

హైదరాబాద్, జూలై 1, సిరి న్యూస్:

హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి జాతీయ రహదారిపై బుధవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనంపై వెళుతున్న మహిళను ఓ కాలేజీ బస్సు ఢీకొనడంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపగా, జాతీయ రహదారిపై భారీ ట్రాఫిక్‌కు కారణమైంది. ఈ ఘటనపై సమాచారం అందగానే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కూకట్‌పల్లి హైవేపై వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని కాలేజీ బస్సు ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతతో మహిళ బస్సు కింద పడిపోయి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ప్రమాద సమయంలో రహదారిపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. మృతురాలి వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడికాలేదు. ట్రాఫిక్ పోలీసులు రంగంలోకి దిగి రాకపోకలను క్రమబద్ధీకరించే ప్రయత్నాలు చేశారు. కొంతసేపు ఆ మార్గంలో తీవ్ర ట్రాఫిక్ జామ్ నెలకొనడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలను కూడా పరిశీలిస్తున్నారు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికానున్నాయి.

# ఏపీ సీఐపై తెలంగాణలో కేసు

- **సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు**
- **మహిళ ఫిర్యాదుతో దర్యాప్తు ప్రారంభం**

హైదరాబాద్, జూలై 1, సిరి న్యూస్

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఓ పోలీస్ అధికారిపై తెలంగాణలో కేసు నమోదు కావడం రెండు రాష్ట్రాల పోలీస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. విజయనగరం జిల్లా బొబ్బిలి సీఐ శ్రీనివాసరావుపై హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. సీనియర్ జర్నలిస్టు కే. వెంకట్రాంరెడ్డి భార్య విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సరూర్‌నగర్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బొబ్బిలి సీఐ శ్రీనివాసరావు తన పట్ల అనుచితంగా, అమర్యాదగా ప్రవర్తించారని, మహిళ అని కూడా చూడకుండా వ్యవహరించారని విజయలక్ష్మి తన ఫిర్యాదులో ఆరోపించారు. ఫిర్యాదును స్వీకరించిన సరూర్‌నగర్ పోలీసులు ప్రాథమిక విచారణ చేపట్టి, వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిసింది. ఈ ఘటనకు సంబంధించిన అన్ని అంశాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఒక రాష్ట్రానికి చెందిన పోలీస్ అధికారిపై మరో రాష్ట్రంలో కేసు నమోదు కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ వ్యవహారంపై పోలీసులు పూర్తిస్థాయి విచారణ చేపట్టి తదుపరి చర్యలు తీసుకోనున్నారు.

# ఉత్తర తెలంగాణపై రేవంత్ ఫోకస్?

హైదరాబాద్, జూలై 1, సిరి న్యూస్

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా రెండున్నరేళ్ల సమయం ఉన్నప్పటికీ, అధికార కాంగ్రెస్ పార్టీ ఇప్పటి నుంచే రాజకీయ వ్యూహాలకు పదును పెడుతోందన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా పార్టీ బలోపేతంపై దృష్టి సారిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో కాంగ్రెస్ బలాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణకు రూపకల్పన చేస్తున్నారన్న ప్రచారం హస్తినతో పాటు రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది.

రాష్ట్రంలో రెండోసారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి కార్యాచరణ రూపొందిస్తున్నట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఇందుకోసం పార్టీ బలహీనంగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించినట్లు సమాచారం. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో బీజేపీ ప్రభావాన్ని తగ్గించి, బీఆర్ఎస్‌కు గట్టి పోటీ ఇవ్వడంపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ తర్వాత ముఖ్యమంత్రి పూర్తి స్థాయిలో ప్రజాక్షేత్రంలోకి వెళ్లే అవకాశాలపై చర్చ జరుగుతోంది. బస్సు యాత్ర లేదా పాదయాత్ర చేపట్టి ప్రజలను నేరుగా కలవాలనే ఆలోచనలో ఉన్నట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు ప్రతిపక్షాలపై రాజకీయంగా ఎదురుదాడి చేసే వ్యూహాన్ని అమలు చేయనున్నట్లు ప్రచారం సాగుతోంది. గత ఎన్నికలకు ముందు చేపట్టిన పాదయాత్ర కాంగ్రెస్‌కు రాజకీయంగా కలిసొచ్చిందనే భావన పార్టీ నాయకత్వంలో ఉంది.

ఈసారి కూడా అదే తరహాలో ప్రజల్లోకి వెళ్లాలా, లేక బస్సు యాత్ర చేపట్టాలా అనే అంశంపై కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం. ఏ రూపంలో అయినా ప్రజా యాత్ర మాత్రం చేపట్టే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఉత్తర తెలంగాణ నుంచే ఎన్నికల శంఖారావం పూరించి, బీజేపీ, బీఆర్ఎస్‌లను రాజకీయంగా ఎదుర్కొనే కార్యాచరణకు శ్రీకారం చుట్టే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. అయితే ఈ అంశాలపై అధికారికంగా ముఖ్యమంత్రి కార్యాలయం లేదా కాంగ్రెస్ పార్టీ నుంచి ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన వెలువడలేదు. ప్రస్తుతం జరుగుతున్నది రాజకీయ వర్గాల్లోని ప్రచారం మాత్రమే.

# మణికొండలో ఈగిల్ టీమ్ దాడులు

- **హ్యాష్ ఆయిల్ విక్రయిస్తున్న వక్తి పట్టివేత**

హైదరాబాద్, జూలై 1, సిరి న్యూస్:

హైదరాబాద్ ఐటీ కారిడార్ పరిధిలోని మణికొండలో 'ఈగల్ టీమ' బుధవారం ఆకస్మిక దాడులు నిర్వహించింది. ఈ తనిఖీల్లో భాగంగా ఓ ప్రైవేట్ హోటల్‌లో బస చేసిన వ్యక్తిని హ్యాష్ ఆయిల్ విక్రయిస్తుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. తమకు అందిన సమాచారం మేరకు మణికొండ పరిధిలోని సదరు ప్రైవేట్ హోటల్‌పై ఈగల్ టీమ్ సభ్యులు ఒక్కసారిగా మెరుపు దాడులు చేశారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితుడిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు. నిందితుడి నుంచి 9 గ్రాముల లిక్విడ్ హ్యాష్ ఆయిల్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ నిందితుడితో పాటు సీజ్ చేసిన హ్యాష్ ఆయిల్‌ను స్థానిక నార్సింగి పోలీసులకు అప్పగించారు. పట్టుబడ్డ వ్యక్తి డ్రగ్స్ విక్రేతా? లేక ఏజెంటా? అనే కోణంలో నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. హ్యాష్ ఆయిల్ ఎక్కడి నుంచి నగరానికి తీసుకొచ్చారు? దీని వెనుక ఉన్న ప్రధాన సూత్రధారులు ఎవరు ఐటీ కారిడార్‌లోని ఎవరెవరికి దీనిని సరఫరా చేస్తున్నారనే అంశాలపై నిందితుడిని పోలీసులు విచారిస్తున్నారు. నగరంలో డ్రగ్స్ నెట్‌వర్క్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు నిఘా మరింత కఠినతరం చేసినట్లు అధికారులు తెలిపారు.

# గౌర ఏరోస్పేస్ కంపెనీలో అగ్నిప్రమాదం..

ఇబ్రహీంపట్నం, సిరి న్యూస్ :

రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌర ఏరోస్పేస్ కంపెనీలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగినట్లు సమాచారం. దీంతో సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ప్రమాదం జరిగిన సమయంలో కంపెనీలో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. అయితే అగ్ని ప్రమాదం జరిగిన నేపథ్యంలో కంపెనీకి కొంత మేర ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఘటనపై ఆదిభట్ల పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందా లేదా అనే కోణంలో విచారణ కొనసాగిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పీఆర్సీని వెంటనే ప్రకటించాలి

హైదరాబాద్, జూలై 1, సిరి న్యూస్:

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు పీఆర్సీని తక్షణమే ప్రకటించి వేతన సవరణ చేపట్టాలని తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ (టీఎస్ మెసా) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరింది. టీఎస్ మెసా అధ్యక్షుడు ఫారూఖ్ అహ్మద్ ఆధ్వర్యంలోని ప్రతినిధుల బృందం బుధవారం సీఎంఓలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా ఫారూఖ్ అహ్మద్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ప్రభుత్వ ఉద్యోగులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అయితే పీఆర్సీ విడుదలలో జాప్యం కారణంగా ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇంటి అద్దెలు, పిల్లల విద్యా ఫీజులు, వైద్య ఖర్చులు భరించడం కూడా ఉద్యోగులకు భారంగా మారిందని చెప్పారు. పీఆర్సీ కమిషన్ నివేదిక విషయంలో ఉద్యోగుల్లో తీవ్ర గందరగోళం నెలకొందని, ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టత రాలేదని పేర్కొన్నారు. పీఆర్సీ కమిషన్ నివేదికను తక్షణమే స్వీకరించి, వేతన సవరణపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఫారూఖ్ అహ్మద్ కోరారు.

# రేవంత్ రెడ్డికి రైతులు బుద్ధి చెప్పడం ఖాయం



- **బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**

నిజామాబాద్, జూలై 1, సిరి న్యూస్:

రైతులను అడుగడుగునా ద్రోహం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతులు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లాలోని వేల్పూర్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రైతు ఆశీర్వాద సభ అంటూ నిర్వహించిన సమావేశంలో బీఆరఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తిట్టడమే లక్ష్యంగా తన ప్రసంగాన్ని కొనసాగించారని ఆరోపించారు. ప్రజాధనంతో సభలు ఏర్పాటు చేసి ఆశీర్వాద సభను శాపనార్థాల సభగా మార్చారని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను మోసం చేస్తున్నాడని రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. మోసంచేసే పార్టీని ఏ విధంగా రైతులు ఆశీర్వాదిస్తారని పేర్కొన్నారు. 2018 లో కొడంగల్ లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న రేవంత్ రెడ్డి మూడు నెలల్లో ఎంపీ ఎలక్షన్లో నిలబడటం సిగ్గుచేటన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగని విమర్శించారు. కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు మూడు లక్షల పెళ్లిళ్లు అయ్యాయని గుర్తు చేశారు. లబ్దిదారులకు వడ్డీతో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు.

# నాలుగు రోజులపాటు భారీ వర్షాల హెచ్చరిక

- **రాష్ట్రవ్యాప్తంగా ఈదురుగాలులతో వర్షాలు**
- **40-50 కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం**

హైదరాబాద్, జూలై 1, సిరి న్యూస్:



రాష్ట్రవ్యాప్తంగా రానున్న నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశమున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు చురుగ్గా విస్తరిస్తున్నాయని, దక్షిణ మధ్య మధ్యప్రదేశ్ నుంచి తూర్పు మధ్య అరేబియా సముద్రం వరకు సముద్రమట్టానికి 4.5 నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తులో ఏర్పడిన ఉపరితల ద్రోణి బలహీనపడిన నేపథ్యంలో రాష్ట్రంలో వర్షాల తీవ్రత పెరిగే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు తెలిపారు.

ఆదిలాబాద్, కుమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. అలాగే ఈ నెల 4న ఆదిలాబాద్, కుమరం భీం ఆసిఫాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాల్లో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశముందని తెలిపింది.

**రామగుండంలో అత్యధిక వర్షపాతం**

గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. పెద్దపల్లి జిల్లా రామగుండంలో అత్యధికంగా 6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి, మెదక్ జిల్లా చేగుంట, ఆదిలాబాద్ జిల్లా బోథ్‌లో 5 సెంటీమీటర్ల చొప్పున వర్షం కురిసింది. ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్, జగిత్యాల జిల్లా పెగడపల్లి, మల్యాల, జైపూర్ ప్రాంతాల్లో 4 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది. మంచిర్యాల జిల్లా జన్నారం, కోటపల్లి, పెద్దపల్లి జిల్లా ధర్మారం, కూనారం, మంథని, నిజామాబాద్ జిల్లా భీంగల్, రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి, నిర్మల్ జిల్లా లక్ష్మణ్‌చందా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం, చంద్రుగొండ, కరీంనగర్ జిల్లా గంగాధర, ఆదిలాబాద్ జిల్లా దిలావర్‌పూర్, తంసి, సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్‌లో 3 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది.

# రైతులను బెదిరించి డబ్బులు వసూలు

- **ఫిర్యాదుతో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అరెస్ట్**

ఆదిలాబాద్, జూలై 1, సిరి న్యూస్:

జిల్లాలోని తలమడుగు మండలం కజ్జర్ల గ్రామానికి చెందిన రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కృష్ణ నాయక్ పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తలమడుగు ఎస్‌హెచ్ఓ డి. రాధిక తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం కజ్జర్ల 'దేవాపూర్ గ్రామాల మధ్య రహదారి ఇరువైపులా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవెన్యూ ప్లాంటేషన్‌కు రైతులు తమ పొలాల్లోని పంట అవశేషాలను తగులబెట్టిన సమయంలో ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించి కొంత నష్టం వాటిల్లిందని వివరించారు. దీనిని ఆసరాగా చేసుకున్న నిందితుడు కృష్ణ నాయక్, రైతులను బెదిరిస్తూ మొక్కలకు జరిగిన నష్టానికి పరిహారంగా రూ.1,50,000 ఇవ్వాలని రైతులను డిమాండ్ చేశాడు. డబ్బులు ఇవ్వకపోతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తానని బెదిరించాడని పేర్కొన్నారు. బెదిరింపులకు భయపడి చింతలపెల్లి జైభరత్ రెడ్డి రూ.25 వేలు, యెల్మ రఘువరన్ రెడ్డి రూ.10వేలు, తాండ్ర మహేష్ రూ.7,500, తాండ్ర నర్సింహులు రూ.7,500 చొప్పున మొత్తం రూ.50వేలు, నిందితుడికి ఇచ్చినట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి కృష్ణ నాయక్‌ను అరెస్ట్ చేసినట్లు రాధిక తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగి హోదాను దుర్వినియోగం చేసి ప్రజలను బెదిరించి అక్రమంగా డబ్బులు వసూలు చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

# బీజేపీలో భారీగా సంస్థాగత మార్పులు

మొదటిపేజీ తరువాయి

జాతీయ సంస్థాగత ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ బాధ్యతల్లో మార్పు ఉండొచ్చనే ఊహాగానాలు జోరుగా వినిపిస్తున్నాయి.

**తదుపరి తరానికి బాధ్యతలు**

పార్టీ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని యువ నాయకత్వాన్ని కీలక స్థానాల్లోకి తీసుకురావాలనే ఆలోచనలో బీజేపీ అధిష్ఠానం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. రాబోయే 15 నుంచి 20 ఏళ్ల రాజకీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని సంస్థాగత వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, కొత్త తరం నాయకులకు బాధ్యతలు అప్పగించే ప్రక్రియ ప్రారంభమైనట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

గత ఎన్నికల్లో కొన్ని రాష్ట్రాల్లో ఎదురైన ఫలితాలపై పార్టీ అంతర్గతంగా సమీక్ష నిర్వహించిన తర్వాత సంస్థాగత వ్యవస్థలో మార్పులు అవసరమనే అభిప్రాయం వ్యక్తమైనట్లు సమాచారం. ఎన్నికల వ్యూహాలు, టికెట్ల కేటాయింపు, క్షేత్రస్థాయి సమన్వయం వంటి అంశాల్లో కొత్త విధానాలను అమలు చేసే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది.

**ఆర్ఎస్ఎస్‌తో సమన్వయంపై దృష్టి**

బీజేపీ సంస్థాగత వ్యవహారాల్లో జాతీయ సంస్థాగత ప్రధాన కార్యదర్శి పదవి అత్యంత కీలకమైనదిగా భావిస్తారు. ఈ పదవిలో మార్పు జరిగితే పార్టీ, ఆర్ఎస్ఎస్ మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలనే వ్యూహంలో భాగమేనని ఢిల్లీ రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఇటీవలి కాలంలో ఇరు సంస్థల మధ్య సమన్వయాన్ని మరింత మెరుగుపరచాల్సిన అవసరంపై చర్చ జరిగిన నేపథ్యంలో, అందరికీ ఆమోదయోగ్యమైన నాయకత్వాన్ని తీసుకురావాలనే ఆలోచన అధిష్ఠానంలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ మార్పులపై ఇప్పటివరకు బీజేపీ లేదా ఆర్ఎస్ఎస్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ప్రస్తుతం వినిపిస్తున్నవి రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చలు మాత్రమే.



# అర్హులందరికీ వెంటనే పింఛన్లు మంజూరు చేయాలి

**మెట్టు శ్రీధర్**

**పటాన్చెరు, జూలై 1 (సిరి న్యూస్):**



తెలంగాణ రాష్ట్రంలో కొత్త సామాజిక భద్రతా పింఛన్ల మంజూరులో జరుగుతున్న జాప్యంపై నవభారత్ నిర్మాణ్ యువసేన అధ్యక్షుడు, తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తవుతున్నప్పటికీ, కొత్తగా అర్హత పొందిన వేలాది మంది నిరుపేదలకు ఇప్పటికీ పింఛన్లు మంజూరు కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల హామీల మేరకు ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి, రాష్ట్ర బడ్జెట్‌లో ప్రకటించిన విధంగా కొత్త లబ్ధిదారులకు పింఛన్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జూన్ 2 నుంచి కొత్త పింఛన్లు అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఇప్పటి వరకు ఆ దిశగా ఎలాంటి పురోగతి కనిపించడం లేదని విమర్శించారు.పెండింగ్‌లో ఉన్న అర్హుల దరఖాస్తులను వెంటనే పరిశీలించి, రాబోయే మంత్రివర్గ సమావేశంలో కొత్త పింఛన్ల మంజూరుపై నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మెట్టు శ్రీధర్ కోరారు

# వడ్డెర కాలనీ సమస్యలకు త్వరలో పరిష్కారం

**ఎమ్మెల్యే జిఎంఆర్**



**పటాన్చెరు, జూలై 1 (సిరి న్యూస్):**

ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ వడ్డెర కాలనీలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం మున్సిపల్ చైర్మన్ సుమలత, కమిషనర్ వెంకట కిషన్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కాలనీలో పర్యటించిన ఆయన, ప్రజలతో సమావేశమై సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.కాలనీలో సీసీ రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువలు, ఇంటి నంబర్ల కేటాయింపులో ఉన్న సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, మున్సిపల్ ప్రత్యేక నిధులతో త్వరలోనే అభివృద్ధి పనులు చేపట్టి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం కాలనీలో నూతనంగా నిర్మించిన మునీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, ఆరవ వార్డు పరిధిలోని ఎస్వీ హోమ్స్ కాలనీలో మిషన్ భగీరథ పైప్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# ఆగస్టు 1న గీతం 17వ పట్టభద్రుల ప్రదానోత్సవం..

**జూలై 3 నుంచి 17 వరకు రిజిస్ట్రేషన్ కు అవకాశం.**



**పటాన్చెరు, జూలై 1 (సిరి న్యూస్):**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లో 17వ పట్టభద్రుల ప్రదానోత్సవం (గ్రాడ్యుయేషన్ డే)ను ఆగస్టు 1న నిర్వహించనున్నట్లు గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి. గుణశేఖరన్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.2025–26 విద్యా సంవత్సరంలో అండర్ గ్రాడ్యుయేట్ (యూజీ), పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ), పీహెచ్‌డీ కోర్సులను విజయవంతంగా పూర్తిచేసిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి అర్హులని పేర్కొన్నారు. ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, సైన్స్, ఫార్మసీ, హ్యూమానిటీస్, ఆర్కిటెక్చర్ తదితర విభాగాలకు చెందిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు.అర్హులైన విద్యార్థులు జూలై 3 నుంచి 17వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ, ఇతర వివరాలు, మార్గదర్శకాల కోసం గీతం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని తెలిపారు

# ఉత్తమ విద్యార్థులకు 'జీవీఆర్' నగదు ప్రోత్సాహక బహుమతులు

**జోగిపేట, జూన్ 01, (సిరి న్యూస్ ):**

2026 పదవతరగతి పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచిన జోగిపేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు జీవీఆర్ ఫ్రెండ్స్ అండ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నగదు బహుమతులను అందజేయనున్నట్లు అసోసియేషన్ తరపున ఒక ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం పాఠశాలలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారన్నారు. జేఎస్ జరాద్ రాజు 574, ఎస్.సాత్విక్ 569, బీ.అకాశ్ 565, ఎం.నాగరాజు 565 మార్కులను సంపాదించారన్నారు. జరాద్ రాజు రాష్ట్ర స్థాయిలోని సాంఘీక సంక్షేమ హస్టల్‌ల స్థాయిలో అత్యధికంగా మార్కులు సంపాదించి రాష్ట్ర స్థాయి అవార్డు పొందినట్లు వారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా సమర్థులైన విద్యార్థులు ఉంటారని, వారిని ప్రొత్సహించేందుకే ప్రతి సంవత్సరం ఉత్తమ విద్యార్థులకు ప్రొత్సాహకంగా నగదు బహుమతులను అందజేయనున్నట్లు జీవీఆర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ వారు తెలిపారు.

# అర్హత ఓటరే లక్ష్యం.. ఎస్ఐఆర్‌కు వేగం !





- **కూకట్‌పల్లిలో నియోజకవర్గంలో జోరుగా ఎస్ఐఆర్ ఫారాల పంపిణీ..**
- **అన్ని పార్టీల భాగస్వామ్యంతో ఓటరు అవగాహన..**
- **డివిజన్లలో పంపిణీని పరిశీలించిన ప్రజాప్రతినిధులు..**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి, జులై 1 ( సిరి న్యూస్ ):**

కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ వేగం పుంజుకుంది. ఓల్డ్ బోయిన్‌పల్లి, హస్మత్‌పేట్, ఫతేనగర్, బాలానగర్, అల్లాపూర్, ఆల్విన్ కాలనీ తదితర డివిజన్లలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ఎమ్యూనరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ డాకు నాయక్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి పలు ప్రాంతాల్లో జరుగుతున్న ఫారాల పంపిణీ తీరును పరిశీలించారు. అలాగే ఫతేనగర్ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, బాలానగర్ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, అల్లాపూర్ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్, ఆల్విన్ కాలనీ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్థానిక ప్రజలకు ఎస్ఐఆర్ ఫారాలను అందజేస్తూ వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఓల్డ్ బోయిన్‌పల్లి, హస్మత్‌పేట్ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా ప్రజలకు ఫారాలను పంపిణీ చేస్తూ, ప్రతి అర్హ ఓటరు తమ వివరాలను నమోదు చేసుకుని ఓటరు జాబితాలో పేరు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో పార్టీలకు అతీతంగా సాగుతున్న ఎస్ఐఆర్ అవగాహన, ఫారాల పంపిణీ కార్యక్రమం ప్రజల నుంచి మంచి స్పందన పొందుతోంది.









# ఓటు హక్కు పరిరక్షణమే ధ్యేయం

- **సదస్సు వైపు పార్టీ నాయకుల అడుగులు**

**జిన్నారం జులై 1 సిరి న్యూస్**

నియోజకవర్గంలోని రామచంద్రపురం బాలాజీ గార్డెన్స్ లో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ పై పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు.బొల్లారం డివిజన్ పరిధిలో నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రారెడ్డి, జైపాల్ రెడ్డి, ల ఆధ్వర్యంలో భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.సందర్భంగా చంద్ర రెడ్డి మాట్లాడుతూ ఓట్ల నమోదు సవరణ అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడం, నకిలీ ఓట్ల తొలగింపు మరియు స్పెల్లింగ్ తప్పుల సవరణపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పిస్తూ ముందుకు సాగుతున్నాం అని తెలిపారు. ప్రత్యేక వ్యూహం ఓటర్ల జాబితాలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా అర్హులైన స్థానికులకు న్యాయం జరిగేలా బూత్ స్థాయిలోనే ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేస్తున్నామని తెలిపారు. కార్యకర్తల్లో జోష్ సర్ ఫక్రియను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పార్టీ అధిష్టానం పిలుపుమేరకు బొల్లారంలో పార్టీ ఉనికిని మరింత బలోపేతం చేసేందుకు పార్టీ నాయకులం అందరం ముమ్మరంగా పర్యటిస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు అబ్దుల్ బషీర్, ఇమ్రాన్, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్, శేఖర్, శ్రీను, దిగంబర్, నవీన్, పార్టీ నాయకులు బిఎల్ఓ ఏజెంట్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కంచే తొలగిస్తే.. కథ ముగిస్తాం!

- **హైడ్రా రివర్స్ యాక్షన్**
- **సర్వే నం. 119 కంచె తెంచిన కబ్జాదారులు**
- **హైడ్రా రీ ఎంట్రీ తో ఖేల్ కతం!**

**అమీన్ పూర్ జులై 1 సిరి న్యూస్**

అమీన్ పూర్ మండల పరిధిలోని లాలబాయి కాలనీ సర్వే నంబర్ 119 ప్రభుత్వ భూమిని కలుపుకొని కొందరు వ్యక్తులు 108, 109 సర్వే నంబర్లలో లేఔట్ వేస్తున్నారు. ఐదు నెలల క్రితం తహసిల్దార్ ఆదేశాల ప్రకారం ప్రభుత్వ భూమి, అని గుర్తించి ఆ భూమిలో పాతిన హద్దురాలను తొలగించారు. ఈ మధ్యకాలంలో కమిషనర్ రంగనాథ్ ఆదేశాలు అమీన్పూర్ పరిధిలోని ప్రభుత్వ భూములు అక్రమణాలకు గురికాకుండా చూడాలని,హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇచ్చిన కఠిన ఆదేశాల మేరకు అధికారులు రంగంలోకి యుద్ధ ప్రాతిపదికన కంచె ఏర్పాటు అమీన్పూర్ మండల పరిధిలోని విలువైన ప్రభుత్వ భూములను గుర్తించి వాటి చుట్టూ అధికారలు యుద్ధ ప్రాతిపదికన రక్షణ కంచే వేయడం జరిగింది. కంచ తొలగిస్తే కఠిన చర్యలు.. మళ్లీ రక్షణ వలయం వేసిన హైడ్రా!కొంతమంది ప్రైవేటు వ్యక్తులు ఇటీవల ప్రభుత్వ భూములను కాపాడేందుకు, హైడ్రాధికారులు నిర్మించిన రక్షణ కంచేను కొందరు ప్రైవేటు వ్యక్తులు చట్టాన్ని లెక్కచేయకుండా దొంగ చాటున తొలగించారు.హైడ్రా రీ ఎంట్రీ కంచె తొలగించిన విషయం అధికారుల దృష్టికి వెళ్లడంతో హైడ్రా బలగాలు తక్షణమే రంగంలోకి దిగి సదరు ప్రభుత్వ భూమిని తిరిగి తమ పూర్తి ఆధీనంలోకి తీసుకున్నారు.





# ప్రత్యామ్నాయ పంటలతో రైతులకు అధిక లాభాలు.

- **ఖర్జూర, ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహకాలు**
- **బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి**

**రామాయంపేట, జులై 1 సిరి న్యూస్**





ప్రత్యామ్నాయ పంటలతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని, బోధన్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో ఖర్జూర సాగు చేస్తున్న రైతు సత్యానారాయణ పంట పొలాన్ని బుధవారం ఆయన సందర్శించి పరిశీలించారు. బోధన్, నిజామాబాద్, ఆర్మూర్ ప్రాంతాలకు చెందిన రైతులతో కలిసి ఖర్జూర తోటను సందర్శించిన ఆయన సాగు విధానం, దిగుబడి, మార్కెటింగ్ అవకాశాలపై రైతును అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా అధిక ఆదాయం వచ్చే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. సాధారణంగా ఎడారి ప్రాంతాల్లో మాత్రమే పండే ఖర్జూర పంటను మెదక్ జిల్లాలో విజయవంతంగా సాగు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.ఖర్జూర సాగు ద్వారా రైతులకు మంచి ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్నాయని, ఇలాంటి వినూత్న సాగు విధానాలను ఇతర రైతులు కూడా పరిశీలించాలని సూచించారు. వ్యవసాయ రంగంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు కొత్త పంటల సాగు వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు.వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ తోటల పెంపకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం అవసరమైన ప్రోత్సాహకాలు అందిస్తోందని, ప్రస్తుతం రాష్ట్రంలో 11 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని పేర్కొన్నారు.ఖర్జూర తోట సందర్శన సందర్భంగా పలువురు రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని పంట సాగు వివరాలు, మార్కెటింగ్ అవకాశాలపై ఆసక్తిగా తెలుసుకున్నారు.

# ప్రత్యామ్నాయ పంటలతో అధిక లాభాలు.

- ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం
- వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేయాలి:
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**రామాయంపేట, జూలై 1 సిరి న్యూస్**

రైతులు సంప్రదాయ పంటలతో పాటు మార్కెట్లో డిమాండ్ ఉన్న ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. బుధవారం రామాయంపేట మండల కేంద్రంలో రైతులు శీలం బాల్‌రెడ్డి, శీలం వెంకట్‌రెడ్డి, అవినాష్ రెడ్డి, మెట్టు రమేష్ పొలంలో నిర్వహించిన ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ, దేశంలో చట్టబద్ధమైన కొనుగోలు హామీతో ప్రభుత్వం అత్యధిక ప్రోత్సాహం అందిస్తున్న పంటల్లో ఆయిల్ పామ్ ఒకటని తెలిపారు. ఉద్యానవన శాఖ ద్వారా ఆయిల్ పామ్ సాగు చేపట్టే రైతులకు మొక్కలపై రాయితీతో పాటు మొదటి నాలుగు సంవత్సరాల పాటు తోట నిర్వహణ, అంతర పంటల సాగుకు సబ్సిడీని నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పారు.డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటుకు ఒక రైతుకు గరిష్టంగా 12.50 ఎకరాల వరకు రాయితీ అందిస్తామని తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన నాలుగేళ్ల తర్వాత ఎకరానికి 10 నుంచి 12 టన్నుల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని వివరించారు. ప్రస్తుతం ఒక్క టన్ను ఆయిల్ పామ్ గెల ధర రూ.23,852గా ఉందని, ఈ లెక్కన ఎకరానికి సంవత్సరానికి సుమారు రూ.2.38 లక్షల ఆదాయం లభిస్తుందని, ఖర్చులు పోను సుమారు రూ.2 లక్షల వరకు నికర ఆదాయం పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రైతులు ఉత్పత్తిని ఫ్యాక్టరీలకు తరలించే సమయంలో రవాణా భారం తగ్గించేందుకు కంపెనీ ప్రతి 15 కిలోమీటర్లకు ఒక కలెక్షన్ సెంటర్ ఏర్పాటు చేస్తోందని తెలిపారు. రైతుల నుంచి గెలలను కొనుగోలు చేసిన తర్వాత నిబంధనల ప్రకారం 14 రోజుల్లోపు వారి బ్యాంకు ఖాతాల్లో చెల్లింపు లు జమ అవుతాయని చెప్పారు.ఒక ఎకరం వరి సాగుకు వినియోగించే నీటితో ఐదు ఎకరాల వరకు ఆయిల్ పామ్ సాగు చేయవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా సంబంధిత కంపెనీ నేరుగా కొనుగోలు చేయడం, కోతులు, దొంగల బెడద తక్కువగా ఉండటం వంటి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆయిల్ పామ్ సాగు వైపు మొగ్గు చూపాలని పిలుపు నిచ్చారు. ఆయిల్ పామ్ తోటల్లో మొదటి నాలుగు సంవత్సరాలు అంతర పంటలు సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని, ఐదో సంవత్సరం నుంచి కోకో, వక్క వంటి నీడను తట్టుకునే పంటలను సాగు చేయడం ద్వారా మరింత ఆదాయం పొందే అవకాశం ఉందని వివరించారు.మెదక్ జిల్లాలో ఆయిల్ పామ్ సాగు కోసం ఎం/ఎస్ లివ్ పామ్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిజాంపేట్ మండలం చెల్మెడ గ్రామంలో 40 ఎకరాల్లో నర్సరీని ఏర్పాటు చేసిందని తెలిపారు. త్రికోణ పద్ధతిలో (9×9 మీటర్ల దూరంతో) మొక్కలు నాటితే ఎకరానికి 57 మొక్కలు ఏర్పాటు చేయవచ్చని సూచించారు. జిల్లాలో 2023–24 నుంచి ఇప్పటి వరకు 1,857 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. 2026–27 సంవత్సరానికి 2,500 ఎకరాల్లో ఆయిల్ పామ్ తోటలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటికే 533 ఎకరాలకు రైతులు సిద్ధం కాగా, అందులో 152 ఎకరాల్లో మొక్కల నాటకం పూర్తయిందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి ప్రతాప్ సింగ్, రామాయంపేట, నిజాంపేట్ వ్యవసాయ అధికారులు, ఉద్యాన అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, లివ్ పామ్ రిసోర్సెస్ కంపెనీ ప్రతినిధులు, మైక్రో ఇరిగేషన్ ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# అధికారుల నిర్లక్ష్యమా.? మరో ప్రాణం బలి.!

- అధికారుల నిర్లక్ష్యానికి మరో నిండు ప్రాణం బలి..
- నిర్లక్ష్యం ఎవరిది..? విద్యుత్ శాఖదా.?.. టౌన్ ప్లానింగ్ అధికారులుదా.?..
- భద్రతా తనిఖీలు ఎక్కడ.?.. ఇంకెన్ని ప్రాణాలు పోతే చర్యలు..?
- బాధ్యులు ఎవరు.? సమాధానం చెప్పేది ఎవరు.?..
- విద్యుత్, టౌన్ ప్లానింగ్‌పై ప్రశ్నలు.?..

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి జూలై 1 ( సిరి న్యూస్ ):**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో భవన నిర్మాణ పనులు చేస్తూ విద్యుత్ షాక్‌కు గురై మల్లాపూర్‌కు చెందిన కృష్ణారావు (40) మృతి చెందడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ సంబంధిత శాఖల పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. స్థానికుల కథనం ప్రకారం, నిర్మాణ స్థలానికి అత్యంత సమీపంలో విద్యుత్ తీగలు ఉండటంతో కార్మికులు నిత్యం ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్నారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లను ముందుగానే గుర్తించి భద్రతా చర్యలు ఎందుకు తీసుకోలేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. విద్యుత్ శాఖ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించారా.? ప్రమాదకర విద్యుత్ లైన్లను సురక్షితంగా మార్చేందుకు చర్యలు ఎందుకు తీసుకోలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అదే సమయంలో మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చే ప్రక్రియలో భద్రతా ప్రమాణాలను పరిశీలించారా.? నిర్మాణ స్థలానికి సమీపంలో ఉన్న విద్యుత్ లైన్లపై టౌన్ ప్లానింగ్ అధికారులు దృష్టి సారించారా.? కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్, విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో తనిఖీలు నిర్వహించి ఉంటే ఈ ప్రమాదం నివారించబడేదా అనే చర్చ జరుగుతోంది. ప్రమాదకర ప్రాంతాల్లో నిర్మాణాలు జరుగుతున్నా సంబంధిత శాఖల మధ్య సమన్వయం లోపిస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యుత్ శాఖ, కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులబాధ్యతలపై సమగ్ర విచారణ జరిపి, లోపాలు ఉంటే బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.మృతుడు కృష్ణారావుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక సాయం అందించడంతో పాటు, నిర్మాణ కార్మికుల భద్రత కోసం కఠిన మార్గదర్శకాలు అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. సమాచారం అందుకున్న కుషాయిగూడ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేశారు. ప్రమాదానికి గల కారణాలపై అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది. దర్యాప్తు నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నారు..






# మీ సేవ కేంద్రాలకు ప్రత్యేక శిక్షణ

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య

**మంచిర్యాల జూలై 1 (సిరి న్యూస్)**

మీసేవ ఆపరేటర్లకు సదరం/యు డి ఐ డి, జాతీయ కుటుంబం ప్రయోజనా పథకం దరఖాస్తుల నమోదుపై శిక్షణ అందించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మీ సేవ ఆపరేటర్లకు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలోని 133 మీ సేవ ఆపరేటర్లకు యు డి ఐ డి/సదరం పోర్టల్ లో 20 రకాల దివ్యాంగత్వాలకు సంబంధించి నమోదు ప్రక్రియతో పాటు జాతీయ కుటుంబ ప్రయోజనా పథకం దరఖాస్తుల నమోదు విధానంపై శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. వివరాల నమోదు సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమ నిబంధనలు వివరించడం జరిగిందని తెలిపారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం విధివిధానాలు, ఆన్ లైన్ లో వివరాల నమోదుపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యు డి ఐ డి పర్యవేక్షకులు శ్రీధర్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి అంజయ్య, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్, డిపిఎం అన్నాజీ, ఎపిఎం రాజ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్తు అంతా ఈవిదే షోరూం ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**అమీన్పూర్ జూలై 1 సిరి న్యూస్**

ఆమీన్పూర్ డివిజన్ పరిధిలోని కిష్టారెడ్డిపేట ఇక్రిసెట్ కాలనీలో జెన్ జెడ్ బ్యాటరీ స్కూటీ షోరూం ను, అలాగే పులావ్ హోట్ హోటల్ ను బుధవారం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలుష్య రహిత ప్రయాణం, రోజు రోజుకు పెరిగిపోతున్న ఇంధన ధరల భారం నుంచి సామాన్యులకు ఈ బ్యాటరీ స్కూటీలు ఎంతగానో ఉపయోగపడతాయని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఈవి వాహనాల వైపు మొగ్గు చూపాలని ఆయన ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. యువతకు ఉపాధి స్థానికంగా ఇలాంటి అత్యాధునిక షోరూంలు ఏర్పాటు కావడం వల్ల పర్యావరణానికి మేలు జరగడమే కాకుండా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని నిర్వాహకులకు అభినందనలు తెలిపానని అన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల నరసింహ గౌడ్, దేవానంద్ ముదిరాజ్, సుధాకర్ రెడ్డి, గోపాల్ రమేష్ గౌడ్ నర్సింగ్ రావు స్థానిక నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు





# రసూల్ పటేల్ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ ఫారాలు పంపిణీ



**మునిపల్లి, జూలై 1 (సిరి న్యూస్):**

మునిపల్లి మండలం మొగ్దుంపల్లి గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రసూల్ పటేల్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఎస్ఐఆర్ (SIR) ఫామ్‌లు పంపిణీ చేసి వాటి వినియోగంపై అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అర్హులైన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు, ఓటరు జాబితాలో పేరు నమోదు, కుటుంబ సభ్యుల వివరాల ధృవీకరణ తదితర అంశాలకు సంబంధించిన ఎస్ఐఆర్ ఫామ్‌లను సక్రమంగా నింపి బీఎల్‌వోకు నిర్ణీత గడువులోగా అందజేయాలని గ్రామస్తులకు సూచించారు.ఫామ్‌లను నింపే సమయంలో ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత బీఎల్‌వోలను సంప్రదించాలని తెలిపారు. ప్రతి కుటుంబం తమ ఓటరు వివరాలను ఒకసారి పరిశీలించి, అవసరమైన పత్రాలను జత చేసి ఫామ్‌లను పూర్తి చేయాలని అవగాహన కల్పించారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ఎన్నికల సంఘం అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నర్సింలు, వీఆర్వో రాజు, బీఎల్‌వో సరళ, బీఎల్ఎ యెంపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మెదక్ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్‌లో స్పాట్ అడ్మిషన్లు

- అర్హులైన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి - ప్రిన్సిపల్ భవాని

**రామాయంపేట, జులై 1 (సిరి న్యూస్)**

మెదక్ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో 2026–27 విద్యా సంవత్సరానికి స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ భవాని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలీసెట్ ద్వారా సీట్లు పొందని అర్హులైన విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రవేశాలు పొందాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ భవాని మాట్లాడుతూ, కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ), కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ (సిఎస్ఇ), సివిల్ ఇంజినీరింగ్ (సీఈ), సెమీ కండక్టర్ టెక్నాలజీ (ఎస్ సి టి) కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు చేపడుతున్నట్లు తెలిపారు.స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకునే విద్యార్థినులు జూలై 3, 2026 వరకు కళాశాలలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. జూలై 4 ఉదయం 9 గంటలకు కళాశాల ప్రాంగణంలో కౌన్సెలింగ్ నిర్వహించి స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ చేపడతామని చెప్పారు. మిగిలిన సీట్లు ఉంటే జూలై 8 వరకు స్పాట్ అడ్మిషన్లు కొనసాగుతాయని వెల్లడించారు. విద్యార్థినులు ఒరిజినల్ సర్టిఫికెట్లు, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, ఇతర అవసరమైన ధ్రువపత్రాలతో కళాశాలకు హాజరు కావాలని ఆమె కోరారు. ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాలు tgpolycet.nic.in వెబ్‌సైట్‌లో లేదా ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలను నేరుగా సంప్రదించి తెలుసుకోవచ్చని ప్రిన్సిపల్ భవాని తెలిపారు.

# స్వయం ఉపాధి రుణాలకు ఈ-పాస్ వెబ్‌సైట్ లో దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా షెడ్యూలు కులముల అభివృద్ధి శాఖ అధికారి సింధు**

**రామాయంపేట, జులై 1 (సిరి న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకాల కింద అర్హులైన లబ్ధిదారులు రుణాల కోసం వెంటనే దరఖాస్తు చేసుకోవాలని మెదక్ జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ అధికారి సింధు తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ, 2026–27 ఆర్థిక సంవత్సరానికి అర్హులైన లబ్ధిదారుల నుంచి స్వయం ఉపాధి రుణాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. జూలై 1 నుంచి ఆగస్టు 31, 2026 వరకు దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుందని చెప్పారు. అర్హులైన అభ్యర్థులు ఈ–పాస్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసే ముందు అవసరమైన ధ్రువపత్రాలను సిద్ధంగా ఉంచుకుని, పూర్తి వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని లబ్ధిదారులకు సింధు పిలుపునిచ్చారు. దరఖాస్తులకు సంబంధించిన పూర్తి వివరాలు, అర్హతలు, మార్గదర్శకాలను https://telanganaepass.gov.in వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు.

# చికిత్స పొందుతు గృహిణి మృతి, భర్త పరిస్థితి విషమం

**పాపన్నపేట జూలై 01 (సిరి న్యూస్) :**



పాము కాటు కు గురై న దంపతులు చికిత్స పొందుతు భార్య మృతి చెందాగా భర్త పరిస్థితి విషమం గా ఉన్న సంఘటన బుధవారం టేక్మాల్ మండల పరిధిలోని పాపన్నపేట పోలిస్టేషన్ పరిధిలోని బోడగట్టు గ్రామంలో చోటుచేసుకుంది. పాపన్న పేట ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.మల్లయ్య గారి కవిత(35) సంగమేష్ దంపతులు వ్యవసాయం చేసుకొంటూ జీవనం సాగిస్తున్నారు. మంగళవారం రాత్రి కుటుంబ సభ్యులు అందరు కలిసి భోజనాలుముంగించుకుని ఇంటిలో నిద్రిస్తుండగా భార్యభర్తలు కవిత,సంగమేష్ లకు నల్ల కట్ల పాటు కాటు వేయడం తో కుటింబికుల కు సూచించడం తో కుటింబికులు వెంటనే పామును గుర్తించి కర్రల సహాయం తో అంతమోందించి. పాము కాటుకు గురైన ఇరువురిని చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారంఉదయం భార్య కవిత మృతి చెందగాభర్త సంగమేష్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపనట్లు కుటింబికులు తెలిపారు. ఈ విషయమై మృతురాలు మామ దుర్గయ్య పిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# ఫ్లెక్సీ చింపివేతపై కాంగ్రెస్ నేత నర్సింహారెడ్డి ఆగ్రహం..

**రామచంద్రపురం, జూలై 1 (సిరి న్యూస్):**

రామచంద్రపురంలో మంత్రి వివేక్ వెంకటస్వామి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన తన ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు చింపివేయడాన్ని కాంగ్రెస్ నాయకుడు నర్సింహారెడ్డి తీవ్రంగా ఖండించారు.సోమవారం మీడియాతో మాట్లాడుతూ, రాజకీయాల్లో విభేదాలు ఉంటే ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కోవాలని, వ్యక్తిగత కక్షతో ఫ్లెక్సీలను ధ్వంసం చేయడం సరైన విధానం కాదని అన్నారు. ఇటువంటి చర్యలు రాజకీయ సంస్కృతికి విరుద్ధమని, పార్టీ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీస్తాయని పేర్కొన్నారు.ఈ ఘటనపై పార్టీ అధిష్ఠానానికి ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించిన నర్సింహారెడ్డి, బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు



# ప్రేమ లోకం చూపించి వాడుకుని వదిలేసాడు!

- **మహిళ ఫిర్యాదుతో కేటుగాడు కటకటాల్లోకి!**

**జిన్నారం జులై 1 సిరి న్యూస్**

బొల్లారం సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రేమ లోకం చూపించి, బాధితురాలికి మాయ మాటలు చెప్పి, పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఆమెకు దగ్గరయ్యాడు పులవరతి దుర్గ సాయిరాం, వయస్సు 25 సంవత్సరాలు, ఆమెను రూమ్ కు తీసుకెళ్లి శారీరకంగా వాడుకొని ఆమె అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని, కామ కోరిక తీరాక, మొహం చాటేసిన నిందితుడు, బాధితురాలు పెళ్లి ప్రస్తావన తీసుకురావడంతో నిందితుడు అసలు రంగు బయట పెట్టాడు. ఆమెను పెళ్లి చేసుకోనంటూ నట్టేట ముంచి ఆమె దగ్గర నుండి డబ్బులు తీసుకొని, ఆమెను వదిలేసి పారిపోవడానికి ప్రయత్నించాడు.బాధితురాలి ధైర్యం పోలీసులకు ఫిర్యాదు, మోసపోయానని గ్రహించిన మహిళ ఏ మాత్రం అధైర్య పడకుండా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్



ను ఆశ్రయించి నిందితుడిపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసింది. రంగంలోకి దిగిన పోలీసులు కేటుగాడు అరెస్ట్, మహిళ ఫిర్యాదు పై తక్షణమే స్పందించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు ఎట్టకేలకు నిందితుని పక్కా స్కెచ్ తో అదుపులోకి తీసుకొని కటకటాల వెనక్కి నెట్టారు.

# స్కై ఆర్గనైజేషన్ నాలుగో బ్రాంచ్ ప్రారంభం..

**హత్నూర, జూలై 1,(సిరి న్యూస్)**

హత్నూర మండలంలో స్కై ఆర్గనైజేషన్ నాలుగో బ్రాంచ్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక గ్రామ సర్పంచ్ నల్లుల్ల ఎల్లయ్య ముఖ్య అతిథిగా హాజరై బుధవారం ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా స్కై ఆర్గనైజేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల పేద ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన అవకాశాలు కల్పించడమే సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు ఉన్నత విద్యతో పాటు సమాజంలో ఆదర్శప్రాయమైన వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యతో పాటు బిజినెస్ మేనేజ్‌మెంట్, క్రీడలు, నాట్యం, వ్యక్తిత్వ వికాసం వంటి అన్ని రంగాల్లో విద్యార్థులకు శిక్షణ, మార్గదర్శకత్వం అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు స్కై ఆర్గనైజేషన్ కృషి చేస్తుందని తెలిపారు.పేద కుటుంబాల పిల్లలు చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకుని సమాజానికి సేవ చేసే స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో ఈ సంస్థను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ముఖ్య సభ్యులు షేక్ సాబెర్, సయ్యద్ ఎథెషమ్, విశ్వదార్, అస్లాం అలీ, కె. రవికుమార్, షేక్ యాదుల్, ప్రభూలింగం గ్రామ పెద్దలు,విద్యార్థులు ఆర్గనైజేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# స్కావెంజర్ పోస్ట్ కు దరఖాస్తులు ఆహ్వానం..

**గజ్వేల్ జులై 01 (సిరి న్యూస్ )**

దూల్మిట్ట కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో స్కావెంజర్ గా పనిచేయుటకు అర్హులైన మహిళ అభ్యర్థులు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి మీనాంజనేయులు, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శివరంజని బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ దరఖాస్తులు ఈనెల రెండవ తేదీ నుంచి 5వ తేదీ వరకు



కొమురవెల్లి మండలంలోని రాజీవ్ రహదారి పక్కన కొమరవెల్లి కమాన్ దగ్గర ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అందించాలని సూచించారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు

- **ఒకే రోజు 8 సేవా కార్యక్రమాలు**
- **డాక్టర్స్‌డే సందర్బంగా డాక్లర్లకు సన్మానం**
- **డాకూరులో పశువైద్య శిబిరం నిర్వహణ**

**జోగిపేట, జూన్ 01, (సిరి న్యూస్):**




లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు జోగిపేట లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు జీఆర్ మధుసూధన్‌రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ లయనిస్టిక్ ఈయర్ సంద్బర్బంగా బుధవారం జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఒకే రోజున 8 సేవా కార్యక్రమాలను నిర్వహించారు. 2026–27 సంవత్సరానికిగాను ఎన్నికైన క్లబ్ చైర్మన్ జీఆర్ మధుసూధన్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలను చేపట్టారు. ఆయన మాట్లాడుతూ కంటి వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పెంపకం, ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 'మానవ సేవే మాధవ సేవ' అనే నినాదంతో క్లబ్ సభ్యులందరూ ముందుకు సాగుతున్నామని చెప్పారు. చేపట్టిన కార్యక్రమాలు ఉదయం 6 గంటలకు జోగిపేటలోని ఎన్టీఆర్ స్టేడియంలో మార్నింగ్ వాక్, మండల పరిధిలోని డాకూర్ గ్రామంలో పశు వైద్య శిబిరం, గోపాలమిత్ర భవనం వద్ద మొక్కలు నాటే కార్యక్రమం, అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పలకలు బిస్కెట్ల పంపిణీ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 56 మంది పదవ తరగతి విద్యార్థులకు డిక్షనరీల పంపిణీ, జోగిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డాక్టర్లకు సన్మానం , స్థానిక డిఎన్ రెడ్డి హాస్పిటల్ ఆవరణలో ఉచిత షుగర్ టెస్టుల కార్యక్రమంతో పాటు దానంపల్లి వద్ద గల అనాథ ఆశ్రమంలో పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ అండ్ కమ్యూనికేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ కే.అనంతరెడ్డి, ఏరియా కోఆర్డినేటర్ ఆకుల రాంబాబు, కోశాధికారి జీ. సంతోష్, సభ్యులు మాణిక్ రెడ్డి, పి. సంతోష్, కొత్త శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, డాకూర్ సర్పంచ్ పి. వసంత్ రెడ్డి, ఉప సర్పంచ్ మురళి, పిఎసిఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కలా లి రమేష్ గౌడ్, ఎంఈఓ బండి కష్ణ , గ్రామ నాయకులు అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, వార్డు మెంబర్లు అనిల్, కార్యదర్శి జనార్ధన్ రెడ్డి, పశు వైద్యాధికారి డాక్టర్ విహారిక, గోపాలమిత్ర సూపర్వైజర్ అర్జునయ్య, గోపాలమిత్ర కె ఆర్. ప్రభు, , ఆత్మ కమిటీ డైరెక్టర్ వహీద్‌లు పాల్గొన్నారు.



# విజయవంతంగా ధాన్యం కొనుగోళ్లు.

- **రైతులు,అధికారుల సమన్వయంతో నిర్వహణ.**
- **ఈ ఏడాది యాసంగిలో గతంలో కంటే 1,18,000 మెట్రిక్ టన్నులు అత్యధికంగా రైతులకు దిగుబడులు.**
- **జిల్లాలో 4,28,361 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణ.**
- **రైతుల అకౌంట్లలో రూ.1004.13 కోట్ల రూపాయలు జమ**
- **1,01,752 మంది రైతుల నుంచి ధాన్యం సేకరణ**
- **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**

**మెదక్,జూలై, 01(సిరి న్యూస్)**

రైతులు, అధికారుల సమన్వయంతో వరి ధాన్యం కొనుగోలు విజయవంతంగా పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు,జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్, అదనపు ఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్, వ్యవసాయ ,సివిల్ సప్లై గ్రామీణ అభివృద్ధి ,పోలీసు శాఖల తో ధాన్యం కొనుగోలు విజయవంతం పై సమావేశం నిర్వహించారు.

**కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..**




ఈ సందర్భంగా జిల్లా రైతులు, అధికారుల సమన్వయంతో విజయవంతంగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేశామన్నారు. హమాలీ, రవాణా ,రైస్ మిల్లులో ధాన్యం నిలువ చేయడానికి స్థలం లేకపోడడం, అకాల వర్షాలు,లోడింగ్, అన్లోడింగ్ లాంటి సమస్యలను అధిగమించి ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేశామని, యాసంగి ధాన్యం కొనుగోళ్ల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వానాకాలం సీజన్ ధాన్యం సేకరణకు పకడ్బందీగా ప్రణాళికలు చేయాలన్నారు.ఈ ఏడాది యాసంగిలో గతంలో కంటే లక్ష మెట్రిక్ టన్నులు అత్యధికంగా రైతులు దిగుబడులు పండించారని,జిల్లాలో 4,28,361 లక్షల మెట్రిక్ టన్నులు సేకరణ పూర్తి అయిందన్నారు.రైతుల అకౌంట్లలో రూ.1004.13 కోట్ల రూపాయలు జమ చేశామన్నారు.1,01,752 మంది రైతుల నుంచి ధాన్యం సేకరణ చేసి అధికారులు జిల్లా యంత్రాంగం,గతంలో ఎన్నడూలేని విధంగా విస్తృతంగా రైతులకు సేవలు అందించారన్నారు. ఏప్రిల్ 10న ప్రారంభమైన ధాన్యం కొనుగోళ్లు జూన్ 29వ తేదికి పూర్తి చేశామన్నారు.జిల్లాలో మొత్తం 533 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. పీఏసీఎస్ –305, ఐకేపీ–185, డీసీఎంఎస్– 43 కేంద్రాల్లో కొనుగోలు జరిపామన్నారు.ఇప్పటి వరకు



ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో రూ.1004.13 కోట్లు జమ చేశామన్నారు.

**జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ..**

జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు లో అదిక సమస్యలని అధిగమించి పూర్తి చేశామన్నారు.అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ చొరవ, సమీక్షలు, క్షేత్ర పర్యటనలు, సమీక్షలతో 100 శాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేశామన్నారు.

**జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్**

మాట్లాడుతూ..ధాన్యం సేకరణలో పోలీస్ యంత్రాంగం చాలా బాగా పని చేసిందని, రైతులు చాలా బాగా సహకరించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్,జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్ రావు, నర్సాపూర్, తూప్రాన్ ఆర్డీవోలు, రామ కృష్ణ,బావయ్య,జిల్లా సివిల్ సప్లై అధికారులు నిత్యానంద, జిల్లా సివిల్ సప్లై అధికారి జగదీష్, డి ఏం సివిల్ సప్లై,వ్యవసాయ అధికారి దేవకుమార్,రవాణా శాఖ అధికారి అశోక్ చక్రవర్తి, డిఎస్పీ లు , సిఐ లు, తహశీల్దార్లు, ఎస్ ఐ లు ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల సేవలు

- **మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్**
- **వైద్యుల సేవలు సమాజానికి ఎనలేనివి**
- **జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ మధుకర్‌కు ఘన సన్మానం**

**గుమ్మడిదల, జూలై 1 (సిరి న్యూస్):**

జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గుమ్మడిదల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ మధుకర్‌ను మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు బుధవారం సన్మానించారు. శాలువా కప్పి వైద్యుల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్ర అత్యంత కీలకమైనదని



అన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు పగలు, రాత్రి అనే తేడా లేకుండా నిరంతరం సేవలందిస్తున్న వైద్యులు నిజమైన సేవామూర్తులని కొనియాడారు. అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి ధైర్యం చెప్పి, నాణ్యమైన వైద్యం అందించడం ద్వారా వైద్యులు సమాజానికి చేస్తున్న సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లో సైతం ప్రాణాలకు తెగించి వైద్యులు అందించిన సేవలను సమాజం ఎన్నటికీ మరువలేదని ఆయన అన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం తమ కుటుంబాలను సైతం పక్కనపెట్టి విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసే వైద్యులు అందరికీ ఆదర్శప్రాయులని చెప్పారు. గుమ్మడిదల మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో మండల వైద్యాధికారి డాక్టర్ మధుకర్ విశేష కృషి చేస్తున్నారని, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ఇదే సేవాస్ఫూర్తితో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. డాక్టర్ మధుకర్ మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి సన్మానించడం ఆనందంగా ఉందని, ప్రజల ఆరోగ్య పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ ఆరోగ్య పథకాలను ప్రజలకు చేరువ చేస్తూ నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యా, కౌన్సిలర్లు ఆకుల మాధవి, కో–ఆప్షన్ సభ్యుడు ఫయాజ్, నాయకులు వెంకట్రాం రెడ్డి, హుస్సేన్, హెచ్‌ఈవో శ్రీనివాస్, వైద్య సిబ్బంది, మున్సిపల్ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీఎస్‌కు తెలంగాణ ఉద్యోగ సంఘాల నేతల అభినందనలు

- **మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన టీజీఈజేఏసీ నేతలు**
- **బాధ్యతల్లో విజయం సాధించాలని ఆకాక్షించిన ప్రతినిధులు**

**హైదరాబాద్, జూలై 1 ( సిరి న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ మరియు పలు ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల ముఖ్య నేతలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎస్ చాంబర్‌లో జరిగిన ఈ సమావేశంలో నేతలు ఆయనకు శాలువా కప్పి, మొక్కను బహూకరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతల్లో ఆయన విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, హృదయపూర్వక అభినందనలు తెలిపారు. రాష్ట్ర పరిపాలనను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో సీఎస్ సుదీర్ఘ అనుభవం ఎంతో దోహదపడుతుందని నేతలు అభిప్రాయపడ్డారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ఆయన సానుకూలంగా వ్యవహరిస్తారని, ఉద్యోగ, ఉపాధ్యాయుల విన్నపాలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆశయాల సాధనలో, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో ఉద్యోగ సంఘాలన్నీ పూర్తి సహకారం అందిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీజీఈజేఏసీ చైర్మన్ లచ్చి రెడ్డి, టీజీటీఏ ప్రెసిడెంట్ ఎస్. రాములు, డీసీఏ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ, టీజీఈ



జేఏసీ జనరల్ సెక్రటరీ వి. రాజశేఖర్, ఎస్ జీటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం, టీజీటీఏ జనరల్ సెక్రటరీ రమేశ్ పాకతో పాటు వివిధ ఉద్యోగ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మరియు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# జొన్న రైతులను వేధించిన అధికారిపై చర్యలు తీసుకోవాలి

- మార్క్‌ఫెడ్ డీఎం బాలకృష్ణను వెంటనే సస్పెండ్ చేయాలి.
- రైతులకు నష్టం పరిహారం చెల్లించి, మిగిలిన జొన్నలను వెంటనే కొనుగోలు చేయాలి
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాగి రాములు





**రామాయంపేట, జులై 1( సిరి న్యూస్)**

రామాయంపేట జొన్నల కొనుగోలు కేంద్రంలో రైతులను ఇబ్బందులకు గురిచేసిన మార్క్‌ఫెడ్ డీఎం బాలకృష్ణపై వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాగి రాములు డిమాండ్ చేశారు. బుధవారం రామయంపేట బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రామాయంపేట మండలంలోని కాట్రియల, దంతేపల్లి, పర్వతాపూర్, కిషన్ తాండా, బాపనాయ తాండా, లక్ష్మాపూర్ తదితర గ్రామాల రైతులు ఈ ఏడాది సుమారు 30 వేల క్వింటాళ్ల జొన్న పంటను పండించారని తెలిపారు. గతంలో రామాయంపేటలో జొన్నల కొనుగోలు కేంద్రం లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు చొరవతో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రంలో ప్రారంభంలో కొంత మేర జొన్నలను కొనుగోలు చేసినప్పటికీ, అనంతరం మార్క్‌ఫెడ్ డీఎం బాలకృష్ణ నాణ్యత పేరుతో రైతులను తీవ్రంగా వేధించారని ఆరోపించారు. లారీలను వెనక్కి పంపించడం, మళ్లీ శుభ్రం చేసి తీసుకురావాలని చెప్పడం, తిరిగి తీసుకొచ్చిన తర్వాత కూడా కొనుగోలు చేయకుండా తిరస్కరించడం వల్ల రైతులు లారీ అద్దెల రూపంలో లక్షల రూపాయల నష్టాన్ని చవిచూశారని తెలిపారు. ఈ అంశంపై ఎంపీ మాధవనేని రఘునందన్ రావు పలుమార్లు సంబంధిత అధికారులతో మాట్లాడారని, జిల్లా కలెక్టర్ కూడా వెంటనే కొనుగోళ్లు చేపట్టాలని ఆదేశించినప్పటికీ డీఎం వాటిని పట్టించుకోకుండా వ్యవహరించారని విమర్శించారు. రైతుల సమస్య పరిష్కారం కోసం ప్రారంభం నుంచే బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు కృషి చేశారని, గత 60 రోజులుగా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాల ద్వారా రైతులకు అండగా నిలిచారని పేర్కొన్నారు. డీఎం బాలకృష్ణ వ్యవహారశైలి వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయంటూ బీజేపీ ఆరోపించింది. రైతులను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయడం తగదని పేర్కొంటూ, గతంలో జొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు కోసం చర్యలు తీసుకోని వారు ఇప్పుడు రైతుల పేరుతో రాజకీయ ప్రయోజనాలు పొందాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రామాయంపేటలో నిల్వ ఉన్న మిగిలిన ఐదు లారీల జొన్నలను వెంటనే కొనుగోలు చేయాలని, రైతులకు జరిగిన రవాణా, ఇతర ఆర్థిక నష్టాలకు తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే మార్క్‌ఫెడ్ డీఎం బాలకృష్ణపై శాఖాపరమైన విచారణ చేపట్టి, బాధ్యతల నుంచి తొలగించి సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.రైతులకు న్యాయం జరిగే వరకు భారతీయ జనతా పార్టీ రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని పార్టీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రామాయంపేట మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, దంతపల్లి సర్పంచ్ బాలరాజు, నందిగామ సర్పంచ్ ఆకుల రమేష్, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా నాయకుడు చింతల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు దీర్ఘకాలం ఉపయోగపడే మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

- సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్
- నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం



**గుమ్మడిదల, జులై 1 (సిరి న్యూస్):**

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ అన్నారు. మున్సిపల్ కేంద్రంలోని 11వ వార్డు రామ్‌నగర్ కాలనీలో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులను పరిశీలించిన చైర్మన్, రోడ్డు నిర్మాణంలో వినియోగిస్తున్న మెటీరియల్ నాణ్యత, పనుల ప్రమాణాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న ప్రతి అభివృద్ధి పనిలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజాధనం వృథా కాకుండా నిబంధనల ప్రకారం పనులు చేపట్టి, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. రామ్‌నగర్ కాలనీలో చాలాకాలంగా సీసీ రోడ్డు అవసరం ఉందని, ప్రస్తుతం చేపడుతున్న పనులు పూర్తయితే స్థానికులకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారడంతో పాటు వర్షాకాలంలో బురద, నీటి నిల్వల సమస్యలకు కూడా శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని, నాణ్యత విషయంలో రాజీ పడబోమని స్పష్టం చేశారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ప్రజల సహకారంతో గుమ్మడిదలను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు ప్రవీణ్ రెడ్డి, కాలనీ వాసులు, సీకేజీ యువసేన సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం.

- జూలై 1 నుంచి 31 వరకు 'ఆపరేషన్ ముస్కాన్–XII'
- పిల్లలను పనిలో పెట్టుకుంటే కేసులతో పాటు బైండ్ ఓవర్ చర్యలు.
- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు.

**మెదక్ జూలై 01(సిరిన్యూస్ )**

మెదక్ జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పోలీసు అధికారులు, ఆపరేషన్ ముస్కాన్–XII బృంద సభ్యులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు.జూలై 1 నుంచి 31 వరకు నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్–XIIను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో తప్పిపోయిన బాలలు, అక్రమ రవాణాకు గురయ్యే ప్రమాదంలో ఉన్న చిన్నారులు, బాల కార్మికులు, డ్రాప్‌అవుట్ పిల్లలు, వివిధ రకాల వేధింపులకు గురవుతున్న చిన్నారులను గుర్తించి రక్షించి, సంబంధిత శాఖల సహకారంతో పునరావాసం కల్పించనున్నట్లు తెలిపారు.బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెస్క్యూ చేసిన బాలలను పనిలో పెట్టుకున్న యజమానులపై కేసులు నమోదు చేయాలని, గతంలో బాల కార్మిక చట్టాల కింద కేసులు నమోదైన వ్యక్తులు మళ్లీ అదే నేరానికి పాల్పడితే కేసులతో పాటు బైండ్ ఓవర్ చర్యలు కూడా చేపట్టాలని ఆదేశించారు.బాల కార్మికులను గుర్తించినప్పుడు తప్పనిసరిగా ఆధారాలు సేకరించాలని, డ్రాప్‌అవుట్ పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలాల వారీగా ఏర్పాటు చేసిన




ఆపరేషన్ ముస్కాన్–XII బృందాలు బాలల న్యాయ చట్టాల ప్రకారం తదుపరి చర్యలను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, డీఎస్పీలు ప్రసన్న కుమార్ తదితరులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు ఉప్పాలయ్య, ఆరోగ్య, రెవెన్యూ శాఖల అధికారులు, ఎల్‌సీపీఓలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, జిల్లా ఎస్‌హెచ్‌వోలు, సీఐలు, ఆపరేషన్ ముస్కాన్ బృంద సభ్యులు పాల్గొన్నారు.

# రామ్ రావ్ మహారాజ్ ఆశయాలు యువతకు ఆదర్శం.

- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి.
- ఔరంగాబాద్ తండాలో భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం.

**మెదక్ జూలై,01(సిరి న్యూస్)**

తపస్వి రామ్ రావ్ మహారాజ్ ఆశయాలు నేటి యువతకు ఆదర్శప్రాయమని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు.బుధవారం హవేలీఘనపూర్ మండలంలోని ఔరంగాబాద్ తండా గేట్ వద్ద శ్రీశ్రీశ్రీ తపస్వి రామ్ రావ్ మహారాజ్, ప్రేమ్ సింగ్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పద్మా దేవేందర్ రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తపస్వి రామ్ రావ్ మహారాజు సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించేందుకు విశేష కృషి చేశారని కొనియాడారు. సేవాభావం, మానవతా విలువలు, ఆధ్యాత్మికతతో కూడిన ఆయన జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మహనీయుల ఆశయాలు, బోధనలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టడంతో పాటు భావితరాలకు చేరవేయాల్సిన బాధ్యత సమాజంపై ఉందని అన్నారు.అనంతరం గిరిజన మహిళలతో కలిసి సంప్రదాయ నృత్యంలో పాల్గొని సందడి చేశారు. ఆమెతో కలిసి గిరిజన మహిళలు, యువత ఉత్సాహంగా నృత్యం చేయగా, భక్తులు, స్థానికులు హర్షధ్వానాలతో అభినందించారు.ఈ కార్యక్రమంలో హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్ పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, కౌన్సిలర్ జుబెర్,నాయకులు రంజా నాయక్, ఫూల్ సింగ్, సూర్యం, శ్రీను నాయక్, మోహన్ నాయక్ రంజిత్ తరుణ్, రామచంద్ర రెడ్డి, సాప. సాయిలు, శ్రీహరి, నరేందర్ రెడ్డి,రాజు, యామిరెడ్డి, నరేందర్ నాయక్, గడ్డమీది కృష్ణ గౌడ్, మాయ. మల్లేశం, శ్రీనివాస్,శ్రీకాంత్ రెడ్డి సాయి,గ్రామ పెద్దలు, భక్తులు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# పోలీస్ యాక్టు అమలు

**మెదక్ జిల్లా జులై 01 (సిరి న్యూస్)**




మెదక్ జిల్లా శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా జులై 01 నుండి 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ – 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు.ఈ సమయంలో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఏవిధమైన ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని అన్నారు.అలాగే ప్రజల/ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్టవ్యతిరేక చర్యలు, అశాంతి సృష్టించే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. శాంతి భద్రతల నిర్వహణలో ఎవరైనా విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసులు చేపడుతున్న చర్యలకు సహకరించాలని జిల్లా ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు.

# కొండాపూర్ మండలంలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ.



**కొండాపూర్ జులై 01 (సిరి న్యూస్)**

కొండాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మొత్తం రూ.5.75 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని, అర్హులైన ప్రతి లబ్ధిదారికి ఈ పథకం ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్లు శ్రీకాంత్ రెడ్డి, మాణిక్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదయ్య, మాజీ సర్పంచ్ వెంకటేశం, నాయకులు సతీష్, రాజు, జానయ్య, వినీత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బంజారా బాపు రామ్ రావ్ మహారాజ్



**మెదక్ జూలై,01(సిరి న్యూస్)**

బంజారా ఆధ్యాత్మిక ధర్మ గురువు రామ్ రావ్ మహారాజ్ ఆశయాసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి అన్నారు. బుధవారం హవేలి ఘనపూర్ మండలం ఔరాంగబాద్ తండా వద్ద భక్తి శ్రద్దలతో జరిగిన శ్రీ తపస్వి రామ్ రావ్ మహారాజ్, ప్రేమ్ సింగ్ మహారాజ్ ల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిధి గా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. రామ్ రావ్ మహారాజ్ బంజారా ల చైతన్యం కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త, అని సంత్ సేవాలాల్ మహారాజ్ వీర భక్తుడని కొనియాడారు. ఆయన ఆశయాలు నేటి యువతకు ఆదర్శప్రాయమని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు యామిరెడ్డి. సాప సాయిలు. రాజిరెడ్డి .శ్రీను నాయక్. రంజిత్. బయన్న. సర్పంచులు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,తదితరులు పాల్గొన్నారు.

# రోగనిరోధక శక్తి టీకాల వల్లే సాధ్యం..

## టీకా నివారణ వ్యాధుల (వీపీడీ) ముందస్తు నివారణపై సమావేశం

**జులై 01 (సిరి న్యూస్)**

రోగ నిరోధక శక్తి టీకాలవల్లే సాధ్యమవుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. గణేశ్వర్ అన్నారు.బుధవారం జిల్లా వైద్యా ఆరోగ్య శాఖాధికారి ఛాంబర్ లో టీకా నివారణ వ్యాధుల (వీపీడీ) ముందస్తు నివారణపై ప్రభుత్వ , ప్రైవేట్ విన్న పిల్లల వైద్యులు, ఫీజీషియన్స్ , చర్మవ్యాధి నిపుణులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. గణేశ్వర్, జిల్లా వ్యాధుల నిఘా అధికారి డా. నవ్య, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. జయశ్రీ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ టీకాల ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చు. అని వ్యక్తిగత రోగ నిరోధకశక్తితో పాటు జనాభాలో అధిక శాతం మందికి టీకాలు వేసినప్పుడు సామూహిక రోగనిరోధక శక్తి (హర్డ్ ఇమ్యూనిటీ ) పెరగడం వల్ల వ్యాధులు నియంత్రణలో వుంటాయని, తెలిపారు.టీకాలు వేసుకోని వారికి వ్యాధులు ఎక్కువగా ప్రబలే అవకాశం వున్నందున వారికి కూడా తక్షణమే టీకాలు వేయాలని తద్వారా వ్యాధులు ఒకరి నుండి ఒకరికి సోకకుండా నివారించవచ్చని, టీకాలు ప్రభావవంతంగా , సురక్షితంగా ఆరోగ్యాన్ని కాపాడుతాయని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చిన్న పిల్లలకు వెంటనే టీకాలు వేసి వారిని కాపాడాలని, వర్షాకాలంలో ముఖ్యంగా పిల్లలకు అంటు వ్యాధులు, వైరల్ జ్వరాలు, చర్మవ్యాధులు వచ్చే అవకాశం వున్నందున క్రమం తప్పకుండా టీకాలు సిఫారస్ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.గణేశ్వర్ తెలిపారు .ప్రోగ్రాం ఆఫీసర్ డా.నవ్య మాట్లాడుతూ ఎవరికైనా ఏ.ఎఫ్.పి (తీవ్రమైన ఫ్లాసిడ్ పక్షవాతం), ఎం.ఆర్ (మీజిల్స్, రుబెల్లా), డి.పి.టి (డిఫ్తీరియా, పెర్టుసిస్, నియోనాటల్ టెటానస్) మొదలైన వ్యాధులకు సంభందించిన లక్షణాలు కనిపించినచో టీకాల ద్వారా నివారించే కేసులను సకాలంలో చిన్న పిల్లల వైద్యులు, చర్మ వ్యాధి నిపుణులు, ఫిజీషియన్స్ గుర్తించి జిల్లా అధికారికి వెంటనే రిపోర్టులను పంపించాలని, తెలిపారు.జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.జయశ్రీ మాట్లాడుతూ జిల్లాలో ఏదైనా ఏ.ఈ.ఎఫ్.ఐ ( అడ్వర్స్ ఈవెంట్ ఫాలోయింగ్ ఇమ్యునైజేషన్)సంభవించినట్లయితే వెంటనే జిల్లా అధికారులకు తెలియజేయాలని,అనుమానిత ఏ.ఎఫ్.పి( అక్యూట్ ఫ్లాసిడ్ ప్యారాలసిస్) కేసులు, డి.పి.టి కేసులను గుర్తించినప్పుడు వెంటనే రిపోర్ట్ చేయాలని , ప్రతి సోమవారం H002 ఫారంను క్రమం తప్పకుండా పంపించాలని, ప్రైవేట్ ఆసుపత్రులను జిల్లా అధికారులు పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎపిడేమాలజిస్ట్ నవ్యప్రియ , ఐ.డి.ఎస్.పి. సిబ్బంది పాల్గొన్నారు.

# మందుబాబులు కచ్చితంగా తెలుసుకోవాల్సిన విషయాలివీ..

**మద్యపానం ఆరోగ్యానికి హానికరం అని అందరికీ తెలిసిందే. ఆల్కహాల్ తాగడం ఆరోగ్యానికి మంచిది కాదని ఆల్కహాల్ తీసుకునే వారికి కూడా ముందే తెలుసు. అయినా కూడా మందు తాగడం మాత్రం మానరు. అయితే రోజూ కొంత మద్యం తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదే అని మరికొందరి వాదన. ఎవరివాదనలు వాళ్లు కరెక్ట్ అనిపించుకునేలా కొన్ని ఆధారాలు చూపెడుతుంటారు. మందుబాబులు మాత్రం ఇవేవీ పట్టించుకోరు. ఫుల్లుగా మందుకొడుతూ ఉంటారు.**

ఇదిలాఉంటే,కొంతమంది అయితే తాము మద్యానికి బానిస అయిపోయాం అని,ఎంత వద్దనుకున్నా తాగలేకుండా ఉండలేకపోతున్నాం అని చెబుతుంటారు. మద్యం సేవించే వ్యసనాన్ని ఎలా వదులుకోవాలో ఒక అధ్యయనం ద్వారా నిపుణులు చెప్పేశారు. ఒక వ్యక్తి అతిగా తాగడం వల్ల కూడా క్యాన్సర్ బారిన కూడా పడవచ్చు. ఆల్కహాల్ తాగడం వల్ల కలిగే అనర్థాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిందేనని పరిశోధన చెబుతోంది.

సమర్థవంతమైన మార్గం అని ఇటీవలి అధ్యయనం సూచిస్తుంది. క్యాన్సర్ కనెక్షన్‌ను నొక్కిచెప్పడం అతిగా మద్యపానాన్ని అరికట్టడంలో చాలా దూరంగా ఉంటుందని పరిశోధనలో తేలింది. ఇతర ఆరోగ్య సమస్యలతో పాటు అధిక ఆల్కహాల్ తీసుకోవడం వల్ల అకాల మరణం, గుండె జబ్బులు,జీర్ణ సమస్యలు, చిత్తవైకల్యం వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ఆల్కహాల్‌ను లెక్కించడం ద్వారా తీసుకునే వ్యక్తులు ఇతరులకన్నా తక్కువ ఆల్కహాల్ తీసుకుంటారని పరిశోధనలో తేలింది.




### మద్యం వసనాన్ని ఇలా వదిలించుకోవచ్చంట

ఆల్కహాల్ తాగి దానిని లెక్క పెట్టుకుంటే మద్యపాన వ్యవసనాన్ని వదులుకోవచ్చని అవుతుం దని ఓ పరిశోధనలో తేలింది. ఆల్కహాల్ సంబంధిత క్యాన్సర్ ప్రమాదాల గురించి హెచ్చరికలతో పాటు సేవించే ప్రతి పానీయాన్ని ట్రాక్ చేయడం ఆల్కహాల్ తీసుకోవడం తగ్గించడానికి సమర్థవంతమైన మార్గం అని ఇటీవలి అధ్యయనం సూచిస్తుంది. క్యాన్సర్ కనెక్షన్‌ను నొక్కిచెప్పడం అతిగా మద్యపానాన్ని అరికట్టడంలో చాలా దూరంగా ఉంటుందని పరిశోధనలో తేలింది.

ఇతర ఆరోగ్య సమస్యలతో పాటు అధిక ఆల్కహాల్ తీసుకోవడం వల్ల అకాల మరణం, గుండె జబ్బులు,జీర్ణ సమస్యలు, చిత్తవైకల్యం వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ఆల్కహాల్‌ను లెక్కించడం ద్వారా తీసుకునే వ్యక్తులు ఇతరులకన్నా తక్కువ ఆల్కహాల్ తీసుకుంటారని పరిశోధనలో తేలింది.

### తక్కువగా తాగే వారికి కూడా క్యాన్సర్

ఆస్ట్రేలియాలో హానికరమైన ఆల్కహాల్ వాడకం పెద్ద ఆరోగ్య సమస్యగా మారిందని ఓ పరిశోధకుడు తెలిపారు.దీర్ఘకాలిక వ్యాధులు,అకాల మరణాలు, ఆల్కహాల్ సంబంధిత క్యాన్సర్ తో సహా అనేక కేసులు దీనితో ముడిపడి ఉన్నాయని ఆయన అన్నారు. ఇది విపరీతంగా మద్యం సేవించే వ్యక్తులకు మాత్రమే సంబంధించినది కాదని తక్కువ పరిమాణంలో ఆల్కహాల్ తాగేవారిలో కూడా క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది.



## ఉబకాయంతో బాధపడేవాళ్లకు బెస్ట్ ఫుడ్ ఇదే..!

భారతదేశంలో చిరు ధాన్యాలను తరచుగా ఉపయోగిస్తారు. చిరుధాన్యాలలో అనేక పోషకాలు నిండి ఉంటాయి. అవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అందులో ఊదలు కూడా ఒకటి. పురాతన కాలం నుండి ఊదలు ఆహారంగా, ఔషధంగా ఉపయోగించబడుతున్నాయి. వీటిలో ఫైబర్, ప్రొటీన్లు, కాల్షియం, ఐరన్, ఫాస్ఫరస్, మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి. అన్నం, కిచిడీ, దోసె, ఇడ్లీ ఇలా రకరకాలుగా ఊదలతో చేసుకుని తినవచ్చు.. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పౌష్టికాహారం. ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఊదలు తినడం చాలా మంచిది. వాటిని నేరుగా తినకుండా పాలు, స్మూతీస్ లేదా స్వీట్లతో కలుపుకోవచ్చు. గుండె జబ్బులు ఉన్నవారు వీటిని పరిమిత పరిమాణంలో తినాలి. ఊదలలో క్యాలరీలు తక్కువగానూ, పీచుపదార్థాలు ఎక్కువగానూ ఉండటం వల్ల కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఇది ఆకలిని తగ్గిస్తుంది మరియు బరువు నియంత్రణలో సహాయపడుతుంది. ఊదలులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను మెరుగు పరచడంలో సహాయపడుతుంది. మలబద్ధకం వంటి సమస్యలు రాకుండా ఉండాలంటే రోజూ ఊదలు తినడం మంచిది. ఊదలు గ్లూటెన్ రహిత ఆహారం. అందువల్ల, గ్లూటెన్ అలెర్జీ ఉన్నవారు కూడా వాటిని తినవచ్చు. ఊదలలోని విటమిన్ సి, విటమిన్ డి చర్మాన్ని ఆరోగ్యంగా, పోషణతో ఉంచడంలో సహాయపడతాయి.

ఇది చర్మాన్ని ముడతలు పడకుండా చేసి చర్మం యవ్వనంగా కనిపించేలా చేస్తాయి. ఊదలు తినడం వల్ల మూత్రాశయ నియంత్రణకు, పిత్తాశయ రాళ్లను తొలగించడానికే కాకుండా.. కొన్ని రకాల జ్వరాలకు చికిత్స చేయడానికి కూడా సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఊదలు తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా పెంచుతుంది. మధుమేహం ఉన్నవారికి లేదా మధుమేహం వచ్చే ప్రమాదం ఉన్నవారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది.గర్భిణీ స్త్రీలు పాలకూర తింటే చాలా మేలు జరుగుతుంది. అవి పుట్టబోయే బిడ్డ అభివృద్ధికి అవసరమైన ఇనుమును అందిస్తాయి. ప్రసవ సమయంలో ఉపశమనాన్ని అందించడానికి ఊదలు సహాయపడుతుందని పరిశోధనలు కూడా చెబుతున్నాయి. ఊదలు గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి మరియు గుండె సంబంధిత రుగ్మతల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఊదలలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ని తొలగించి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. అందువలన, అవి శరీరాన్ని అనేక వ్యాధుల నుండి రక్షిస్తాయి.



## మునగాకుతో ఎన్నో లాభాలు..!

పుష్కలమైన విటమిన్లు, మినెరల్స్ ఉన్న ఆకుల్లో మునగాకు ఒకటి. వీటి ప్రయోజనాలు గురించి తెలియని వాళ్లైతే అంతగా పట్టించుకోరు. కానీ తెలిసిన వాళ్లైతే వాటిని అస్సలు వదులుకోరని చెబుతున్నారు పోషకాహార నిపుణులు. ఇది ఆరోగ్యాన్ని ఇవ్వడమే కాకుండా మంచి టేస్టీగా ఉంటుందంటున్నారు. సాంబారు అనగానే ముందుగా గుర్తొచ్చేది మునక్కాయ. అది ఉంటే ఆ టేస్టే వేరు. కొందరు మునగ చెట్టు ఆకులను కర్రీలో వినియోగిస్తుంటారు. కానీ మునగ ఆకుల ప్రయోజనం తెలిస్తే మాత్రం అందరూ వాటి వినియోగాన్ని మొదలుపెట్టడం ఖాయమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.



మునగకాయలు, మునగ ఆకుల్లో అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ముఖ్యంగా మునగాకు తీసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయంటున్నారు. ఇవి జీవక్రియను పెంచడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తాయి. ప్రతిరోజు ఉదయం ఖాళీ కడుపుతో మునగ ఆకు నీటిని లేదా రసం తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్స్ తొలగిపోతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. జుట్టు రాలడం, రక్తహీనత, కీళ్లనొప్పులు, థైరాయిడ్, ఉబ్బసం, బలహీనత, మధుమేహం, బరువు కోల్పోవడం వంటి ఆరోగ్య సమస్యలకు మునగ ఆకులు ఉపయోగపడతాయని నిపుణులు సూచిస్తున్నారు. అంతేకాదు మునగాకును తీసుకోవడం వల్ల బాలింతల్లో తల్లిపాల ఉత్పత్తి పెరుగుతుందని అంటున్నారు. మునగ ఆకులు శరీరంలో కొవ్వు కణాల నియంత్రణకు తోడ్పడుతుందని ఇటీవల శాస్త్రవేత్తలు గుర్తించారు. అంతేకాదు మునగ ఆకులు ఆకలిని కూడా నియంత్రించి అధిక బరువు పెరగకుండా కాపాడుతాయని తేల్చారు. అంటే బరువు తగ్గాలనుకునే వారికి మునగ ఆకు మంచి చాయిస్ అని చెప్పొచ్చు. మునగ ఆకుల్లో కాల్షియం, ఫాస్పరస్ ఖనిజాలు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఇవి ఎముకలు, దంతాలు బలంగా ఉండేందుకు తోడ్పడతాయి. తరచూ మునగ ఆకులను తీసుకునేవారు వృద్ధాప్యంలో ఎముకలు బలహీనపడే ఆస్టియో పోరోసిస్ సమస్య నుంచి తప్పించుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.మునగాకులో క్యారెట్ కంటే పది రెట్లు ఎక్కువ విటమిన్ ఎ ఉంటుంది. పాల కంటే 17 రెట్లు ఎక్కువ కాల్షియం, నారింజ కంటే ఏడు రెట్లు ఎక్కువ విటమిన్ సి, అరటిపండ్ల కంటే 15 రెట్లు ఎక్కువ పొటాషియం, పెరుగు కంటే 25 రెట్లు ఎక్కువ ఐరన్, 9 రెట్లు ఎక్కువ ప్రోటీన్లను కలిగి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

మునగాకు కేవలం ఆరోగ్యానికే కాదు.. అందానికి కూడా మంచి ఫలితాలే ఇస్తుందంటున్నారు నిపుణులు. మెరిసే, కాంతివంతమైన చర్మాన్ని అందించడంలో మునగాకు ఎన్నో ప్రయోజాలు అందిస్తుందని చెబుతున్నారు. జుట్టుకు కూడా మంచిదని అంటున్నారు. ముల్తానీ మట్టి చర్మ ప్రయోజనాలు అందించడంలో మంచి ఫలితాలు ఇస్తుంది. దీనిని మునగాకు పొడితో కలిపితే దాని ప్రయోజనాలు మరింత పెరుగుతాయంటున్నారు. టేబుల్ స్పూన్ ముల్తానీ మట్టిలో కొన్ని రోజ్ వాటర్, మునగాకు పొడివేసి కలిపి ముఖానికి అప్లై చేస్తే మంచి ఫలితం ఉంటుందంటున్నారు. దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇది చర్మంపై ఉన్న మలినాలు, మురికిని తొలగిస్తుంది. దీనివల్ల మెరిసే, ప్రకాశవంతమైన చర్మాన్ని పొందవచ్చని చెబుతున్నారు.



The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY editor BADHE JAYASHREE.